www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews
akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 187 | మంగళవారం 5, మార్చి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం






రాబోయే కాలం బీఆర్ఎస్ పార్టీదేనని ఆ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో సోమవారం ఆయన ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. అలాగే, అభ్యర్థుల ఎంపికపై నేతల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

# రాబోయే కాలం బీఆర్ఎస్‌దే

కాంగ్రెస్ నేతలు వాళ్లల్లో వాళ్లే కొట్టుకుంటున్నారు.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

## తెలంగాణ ప్రగతికి కేంద్రం
# పూర్తి సహకారం

-రూ.56 వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మోదీ









తెలంగాణ అభివృద్ధికి కేంద్ర సర్కార్ అన్ని విధాలుగా సహకరి స్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.సోమవారం ఆదిలాబా ద్ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో వర్చువల్ విధానంలో రూ.56 వేల కోట్ల ప్రాజెక్టులకు పీఎం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి జాతికి అంకితం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు."రాష్ట్రాభివృద్ధికి, తెలంగాణ ప్రభుత్వంకు, సీఎం రేవంత్ రెడ్డికి సంపూర్ణంగా సహకరిస్తామని చెప్పారు

2లో



# మహబూబ్‌నగర్ జిల్లా నేతలతో కేటీఆర్ కీలక భేటీ..

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికలకు సంబంధించి కార్యాచరణపై చర్చించారు. రానున్న లోక్‌సభ, ఎమ్మెల్సీ ఉప ఎన్నికలపై చర్చించారు. ఇప్పటికే ఒక స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నోటిఫికేషన్ విడుదలైంది. సోమవారం నుంచి నామినేషన్లు ప్రారంభమైన నేపథ్యంలో ఎన్నికల కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ స్థానంతో పాటు నాగర్ కర్నూల్ లోక్‌సభ స్థానంలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఉమ్మడి జిల్లా నేతలతో కేటీఆర్ చర్చించారు. ఒకటి రెండు రోజుల్లోనే ఈ రెండు పార్లమెంట్ నియోజకవర్గాలపై పార్టీ అధినేత కేసీఆర్ విస్తృత స్థాయి సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కేటీఆర్ తెలిపారు.

# త్వరలో ఇందిరమ్మ ఇళ్లు...: మంత్రి పొంగులేటి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



భద్రాద్రి లో రాములవారి సన్నిధి లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ను త్వరలో సీఎం ప్రారంభిస్తారు అని పొంగులేటి అన్నారు. అలానే ఆయన మాట్లాడుతూ రెవిన్యూ సెక్టార్ లో అవినీతి పూర్తిగా అంతరించాలని చెప్పారు. టీఎస్పీఎస్సీ ద్వారా పారదర్శకంగా నియామకాలు చేపడతాం అని పొంగులేటి అన్నారు. ఇప్పటికే సుమారు 22 వేల ఉద్యోగాల ఇచ్చాం అని అన్నారు. అలానే మెగా డీఎస్సీని కూడా ప్రకటించాం, 11 వేల ఉద్యోగ నియామకాలను ఎన్నికల కోడ్ కు ముందుగానే చేపడతాం అని పీనుగులేటి అన్నారు. గత పద్దతులు మానుకుని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు మంచిచేసేల అధికారులు ముందుకు వెళ్ళాలి అని అన్నారు. ధరణి పెండింగ్ లో ఉన్న అప్లికేషన్ లను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేలా మండల స్థాయిలో అధికారులతో కమిటీ ఏర్పాటు చేస్తాం అని అన్నారు.



# యువతకు స్ఫూర్తి... భరోసా

వార్త 8లో

# గులాబి తొలి జాబితా

## నలుగురి పేర్లను వెల్లడించిన కెసిఆర్

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల కోసం బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అభ్యర్థులను ప్రకటించారు. తొలి జాబితాలో నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. కరీంనగర్‌కు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లికి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నామా నాగేశ్వరరావు, మహబూబూబాద్ స్థానానికి మాలోత్ కవిత పేర్లను ప్రకటించారు. ఆది, సోమవారాల్లో నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన నేతలతో బీఆర్ఎస్ అధినేత వరుస సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికలపై నేతలతో చర్చించి.. అభ్యర్థుల ఎంపికపై అభిప్రాయాలను సేకరించారు. ఈ క్రమంలో ముఖ్యనేతల అభిప్రాయం మేరకు.. సమష్టి నిర్ణయంతో తొలి విడుదతలో నలుగురు అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.








# మోదీ మీకు పెద్దన్నా..! కవిత

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

ప్రధాని నరేంద్ర మోదీని పెద్దన్న అని సంభోదించిన సీఎం రేవంత్ వ్యాఖ్యలకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కౌంటరిచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వని మోదీ పెద్దన్న ఎలా అవుతారో చెప్పాలన్నారు. ఎమ్మెల్సీ కవిత సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్ సభలో ప్రధాని మోదీని రేవంత్ పెద్దన్న అని సంభోదించారని, దీంతో, బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటే అని అర్థం అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని గళమెత్తారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీవో నంబర్-3ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.. ఈ జీవో రద్దు చేయాలని కోరుతూ ఈనెల ఎనిమిదో తేదీన మహిళా దినోత్సవం రోజున ధర్నా చౌక్‌లో నల్ల రిబ్బన్లతో ధర్నా చేస్తామని చెప్పారు.. 33శాతం రావాల్సిన రిజర్వేషన్ ఈ జీవోతో హరించుకుపోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. రోస్టర్ విధానంతో ఎక్కువ మంది మహిళలకు ఉద్యోగాలు రాకుండా పోయే ప్రమాదం ఉందని కవిత అన్నారు..



# దేశాభివృద్ధిలో పాడి పరిశ్రమది కీలక పాత్ర : మంత్రి తుమ్మల

వార్త 2లో

# ఈడీ విచారణకు నేను రెడీ: కేజ్రీవాల్

2లో



# తెలంగాణ ప్రగతికి కేంద్రం పూర్తి సహకారం

## -రూ.56 వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మోదీ

ఆదిలాబాద్, అక్షిత ప్రతినిధి :








తెలంగాణ అభివృద్ధికి కేంద్ర సర్కార్ అన్ని విధాలుగా సహకరిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.సోమవారం ఆదిలా బా ద్ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో వర్చువల్ విధానంలో రూ.56 వేల కోట్ల ప్రాజెక్టులకు పీఎం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి జాతికి అంకితం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు."రాష్ట్రాభివృద్ధికి, తెలంగాణ ప్రభుత్వంకు, సీఎం రేవంత్ రెడ్డికి సంపూర్ణంగా సహకరిస్తామని చెప్పారు .తెలంగాణలో గడిచిన పదేళ్లలో వేల కోట్లకుపైగా పనులు ప్రారంభించామన్నారు. ఎన్‌టీపీసీ రెండో యూనిట్ ప్రారంభించామని చెప్పారు. దీంతో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని వెల్లడించారు. పేదలు, దళితులు, ఆదివాసీల అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత పదేండ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ వైఖరి ఉంటే రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలుగుతుందని అన్నారు. కేంద్రంతో ఎలాంటి ఘర్షణ వాతావరణానికి వెళ్లబోమని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి ముందుకు వెళ్తామని చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు అని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని రాకను 4 కోట్ల మంది ప్రజలు స్వాగతిస్తున్నారు. ఎన్టీపీసీకి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. ఎన్టీపీసీ పవర్ ప్రాజెక్టు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉంది. కానీ 1600 మెగావాట్లకు పరిమితిమైందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి పెద్దన్నలా ప్రధాని మోదీ సహకరించాలని కోరారు. హైదరాబాద్ మెట్రోకు, మూసీ నది అభివృద్ధికి కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో స్కైవేల నిర్మాణానికి రక్షణ శాఖ భూములు ఇచ్చినందుకు సిఎం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, గవర్నర్ శ్రీ తమిళి సై, ఎంపీ సోయం బాపు రావు, ఎమ్మెల్యే పాయం శంకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరడానికి కారణమదే..?: పల్లా రాజేశ్వర్ రెడ్డి

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

బీజేపీ, కాంగ్రెస్‌పార్టీల మధ్య చీకటి ఒప్పందం ఈ రోజుతో బయట పడిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా తో మాట్లాడుతూ.... నేటి ఆదిలాబాద్ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి అలై బలై తీసుకున్నారని చెప్పారు. బడే బాయ్, చోటా బాయ్ బంధం మరోసారి బయట పడిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి లోన్ అడిగితే కేంద్రం ఇబ్బంది పెట్టిందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఈ లోన్ తీసుకోవడానికి ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఒక్క మాట కూడా సీఎం రేవంత్ అనరని.. కానీ మాజీ సీఎం కేసీఆర్‌పై ఒంటి కాలితో లేస్తారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ, అదానీ బంధంపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు చేస్తుంటే రేవంత్ మాత్రం అదానీతో ఒప్పందం చేసుకుంటున్నారని ఆరోపించారు. గుజరాత్ మోడల్ వద్దని రాహుల్ అంటే రేవంత్ ముద్దు అంటున్నారని.. ఈ విషయంలో రాహుల్‌ను నమ్మాలా లేక రేవంత్‌ని నమ్మాలా అని నిలదీశారు. మోదీ వద్ద రేవంత్ రెడ్డి మోకరిల్లడం ప్రజలంతా చూశారని చెప్పారు. తెలంగాణ ప్రజల చెవిలో రేవంత్ రెడ్డి క్యాలీఫ్లవర్, మోదీ కమలం ఫ్లవర్ పెట్టారని ఎద్దేవా చేశారు కుంగిన మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరిచేసి రైతులకు నీరివ్వడానికి సత్వర చర్యలు చేపట్టాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్, బీజేపీ పార్టీల మధ్య అవగాహన కుదిరిందని అన్నారు. ఉత్తర తెలంగాణలో బీజేపీకి కాంగ్రెస్ సహాయం చేస్తుందని తెలిపారు. దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్‌కు బీజేపీ మద్దతు ఇస్తుందని.. ఆ ఒప్పందంలో భాగంగానే బడే భాయ్, చోటే భాయ్ కలిశారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలను బతిమిలాడి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారని పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు.

## దేశాభివృద్ధిలో పాడి పరిశ్రమది కీలక పాత్ర : మంత్రి తుమ్మల

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలో పాల వినియోగానికి తగినంతగా ఉత్పత్తి లేదు. పాడిపరిశ్రమ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మాదాపూర్ హైటెక్స్ ప్రాంగణంలో 50వ పాడిపరిశ్రమ సదస్సు-2024ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో పాడి పరిశ్రమది ప్రధాన భూమిక పోషిస్తుందని పేర్కొన్నారు. దేశంలో ఇప్పటికి అత్యధికంగా వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. దేశంలో సాగును బలోపేతం చేసి రైతులకు అండగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## ఈడీ విచారణకు నేను రెడీ: కేజ్రీవాల్

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఈడీ విచారణకు హాజరయ్యేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తాజాగా పేర్కొన్నారు. ఈడీ నోటీసులు చట్టవిరుద్ధమే అయినా విచారణకు తాను సిద్ధమేనని పేర్కొన్నారు. అయితే, మార్చ్ 12 తరువాత విచారణ తేదీని ఖరారు చేయాలని సూచించారు. మద్యం పాలసీలో అవకతవకలకు సంబంధించి ఈడీ ఇప్పటివరకూ ఎనిమిది సార్లు కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసింది. విచారణకు హాజరవ్వాలని కోరింది. కానీ, ఈ నోటీసులు చట్టవిరుద్ధమని, రాజకీయ ప్రేరేపితమైనవి అంటూ కేజ్రీవాల్ విచారణకు హాజరయ్యేందుకు నిరాకరిస్తూ వస్తున్నారు. ఈడీ తాజాగా ఫిబ్రవరి 27న మళ్లీ నోటీసులు జారీ చేసింది. మార్చి 4న తమముందు హాజరు రావాలని పేర్కొంది. దీనిపై స్పందించిన ఆప్ మార్చి 12 తరువాత కేజ్రీవాల్ విచారణకు వస్తారని తెలిపింది. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా విచారణకు హాజరవుతారని చెప్పింది. అయితే, వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని ఈడీ పట్టుబడుతోంది. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా విచారణకు నిబంధనలు అనుమతించవని చెబుతోంది.

## ఒకేసారి రెండు ప్రభుత్వ కొలువులు..!

మరిపెడ అక్షిత ప్రతినిధి:-




కష్టేఫలి అని పెద్దలు ఊరకనే అనలేదు. కష్టపడితే కానిది అంటూ ఏదీ లేదని నిరూపించారు. మహబూబా జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామానికి చెందిన పగిండ్ల నర్సయ్య ఒకేసారి రెండు ప్రభుత్వ కొలువులు సాధించి సత్తా చాటారు.నిరుపేద రజక కుటుంబంలో పుట్టి చిన్నప్పటినుండి ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఎంఏ బీఈడీ పూర్తి చేశారు. 12 సంవత్సరాల నుండి ఒక ప్రైవేటు పాఠశాలలో పని చేస్తూనే, గతేడాది రాష్ట్ర గురుకుల విద్య సంస్థ అధ్యాపక పోస్టుల కోసం పరీక్ష రాశారు.ఇటీవల విడుదలైన ఫలితాల్లో జూనియర్ కళాశాల లెక్చరర్, టిజిటి సోషల్ రెండు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ప్రస్తుతం గురుకులం జూనియర్ కళాశాల లెక్చరర్ పోస్ట్ ని ఎంచుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## దరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వేగవంతంగా చేయాలి : జిల్లా కలెక్టర్

ఖమ్మం / అక్షిత బ్యూరో :

మార్చి 1 నుండి చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో దరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండల తహశీల్దారు కార్యాలయంలో దరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు ఆదేశాలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ నిర్దేశిత సమయంలోగా దరఖాస్తుల ప్రకారం రికార్డులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. మండలాల పరిధిలో ధరణి మాడ్యూల్స్ ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల వారీగా వ్యవసాయా విస్తరణ అధికారులు గ్రామ పంచాయితీ కార్యదర్శులు, ఆర్ఐలు డిటిలతో కూడిన బృందం అర్జిదారుల భూములను పరిశీలించి రికార్డులో ఉన్న వాటిని సరిపోల్చుకొని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు.ఖమ్మం రూరల్ తహశీల్దారు పి.రాంప్రసాద్ రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## రాబోయే కాలం బీఆర్ఎస్‌దే

### కాంగ్రెస్ నేతలు వాళ్లల్లో వాళ్లే కొట్టుకుంటున్నారు..

### బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

రాబోయే కాలం బీఆర్ఎస్ పార్టీదేనని ఆ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో సోమవారం ఆయన ఖమ్మం, మహ బూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. అలాగే, అభ్యర్థుల ఎంపికపై నేతల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థు లను ప్రకటించారు. కరీంనగర్‌కు వినోద్‌కుమార్, పెద్దపల్లి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నామ నాగేశ్వరరావు, మహబూబాబాద్ అభ్యర్థిగా మాలోత్ కవిత పేర్లను కేసీఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతలంతా కలిసికట్టుగా పని చేసి అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ముగ్గురితో సమన్వయ కమిటీ ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వా నికి పాలనపై అవగాహన రావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో విసుగు ప్రారంభమైందని.. కాంగ్రెస్ నేతలు వాళ్లల్లో వాళ్లే కొట్టుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, ఆరోపణలు ప్రారంభమయ్యాయన్నారు. రాబోయే కాలం మనదేనని శ్రేణులకు తెలిపారు. ఈ నెల 12న కరీంనగర్‌లో సభ నిర్వహిం చనున్నట్లు తెలిపిన కేసీఆర్.. ఆ తర్వాత ఖమ్మంలోనూ నిర్వహిం చనున్నట్లు ప్రకటించారు.

## సిసి రోడ్డు సైడ్ కాలువ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

అక్షిత న్యూస్ రాయపర్తి (కొడకండ్ల)





మండల కేంద్రంతో పాటు మండలంలోని మొండ్రాయి గ్రామంలో సోమవారం నాడు పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి నూతన సీసీ రోడ్డు మరియు సేడ్ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని, నీర్లక్షపు పాలన చేసి ప్రజలను మోసం చేసారని ఆరోపించారు, పాలకుర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాలను ఆదార్శ గ్రామలుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు, ఎవరెన్ని చెప్పిన ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలుచేస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ముఖ్యనాయకులు, అధికారులు, యూత్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, కొమ్మూరి ప్రతాపరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం....

జనగామ, అక్షిత ప్రతినిధి:

ఆరు గ్యారెంటీలు 60 ఏళ్ల చరిత్రలో నిలుస్తాయని బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనపురం నాగేష్ అన్నారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, డిసిసి జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఆరు గ్యారెంటీ పథకాలలో ఎన్నికల హామీల లో ఇచ్చిన విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు నెలల లోపే నాలుగు పథకాలు అమలు చేసి మరో పథకాన్ని ఈనెల 11 వ తారీకు నాడు ప్రారంభించబోతున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తూ పేద ప్రజలకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తూ నాలుగు పథకాలను అమలు చేసి చరిత్రలో నిలుస్తుంది అని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించి పేద ప్రజలపై భారాన్ని తగ్గించిందన్నారు రానున్న రోజుల్లో మరో రెండు పథకాలకు అమలు చేస్తుందన్నారు. పేదవారి ఇంటి కల ను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందన్నారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఘనపురం నాగేష్, ఉపాధ్యక్షులు నీల జంపయ్య ,పిట్టల రాములు, మాజీ ఉపసర్పంచ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎమ్మెల్యే పల్లా సహకారంతో ఎగ్జామ్ కిట్ల పంపిణీ

చేర్యాల,మార్చి 4 అక్షిత ప్రతినిధి:

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం చేర్యాల పట్టణంలోని పెద్దమ్మ గడ్డ బాయ్స్ హై స్కూల్ తో పాటు మండలంలోని నాగపురి పెద్దరాజుపేట కడవెరుగు గురజకుంట వేచరేణి తాడూరు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల నిమిత్తము ఎమ్మెల్యే పల్ల తన సొంత ఖర్చులతో అందించిన ఎగ్జామ్ కిట్లను స్థానిక మండల ఎంపీపీ ఉల్లంపల్లి కర్ణాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత శాతం సాధించి నియోజకవర్గానికి మరియు మండలానికి మంచి పేరు తేవాలని కోరారు.ఈ సందర్భంగా పేద విద్యార్థులకు ఎమ్మెల్యే చేస్తున్న సేవలకి ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు మరియు పాఠశాల యజమాన్యం, తల్లిదండ్రులు విద్యార్థుల తరఫున, ఎమ్మెల్యే ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అనంతల మల్లేశం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోతి దాసు, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు పెంబర్ల రాజశేఖర్, యువ నాయకుడు యాదగిరి ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీతో రేవంత్ రెడ్డి భేటి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రామోజీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆదిలాబాద్ పర్యటన ముగించుకొని హైదరాబాద్ కు చేరుకున్న సీఎం నేరుగా ఫిల్మ్ సిటీకి వెళ్లారు. గంటకుపైగా రామోజీతో వివిధ అంశాలను చర్చించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తెలంగాణలో అభివృద్ధి జరుగుతున్న తీరు, మారిన ప్రజాపాలన విధానాలపైన మాట్లాడుకున్నారు. అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ సమకాలీన రాజకీయ పరిస్థితులను చర్చలు జరిపారు. లౌకికవాదాన్ని పరిరక్షించాల్సిన అవసరాన్ని, భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీలు ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ భేటీలో సీఎం వెంట ముఖ్యమంత్రి సలహాదారు వేం.నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యే మల్? రెడ్డి రంగారెడ్డి, ఈనాడు ఎండీ కిరణ్ ఉన్నారు.



# అంధకారంలో చిట్యాల ఆర్టీసి బస్టాండ్

- సాయంత్రమైతే అంధకారమే
- చీకట్లో ప్రయాణికుల అవస్థలు
- చిట్యాల బస్టాండ్ లోపలికిరాని అన్ని ఆర్టీసీ బస్సులు
- కొన్ని సర్వీసులు మాత్రమే వచ్చి వెళ్తున్నాయంటున్న ప్రయాణికులు
- ఎక్కడికి వెళ్లాలన్నా హైవే మీదకొచ్చి నిలబడాల్సిందే..
- ప్రజలకు తప్పని ఇక్కట్లు

**నల్గొండ, అక్షిత బ్యూరో :**







నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మునిసిపల్ కేంద్రంలో అన్ని వసతులతో కూడిన ఆర్ టి సి బస్టాండ్ అంధకారంలో మగ్గుతోంది. సాయంత్రం 6 దాటితే చాలు చిమ్మ చీకట్లు కమ్ముకుంటాయి. విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో చీకట్లో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. విజయవాడ హైదరాబాద్ హైవే పై చిట్యాల ఆర్ టి సి స్టేషన్ కలదు. చిట్యాల బస్ స్టేషన్ నుంచి ప్రతి రోజు 100ల బస్ లు చిట్యాల ఆర్ టి సి బస్ స్టేషన్ నుండి ప్రతిరోజూ వేల మంది భువనగిరి,హైదరాబాద్,నల్లగొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, విజయవాడ వరకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అటువంటి స్టేషన్ సాయంత్రం 6 గంటలు దాటితే చీకటిగా మారుతోంది. విద్యుత్ దీపాలు పాడైనా సంబంధిత శాఖ అధికారులు మార్చడంలేదు. అటు మునిసిపల్ యంత్రాంగం సైతం పట్టించుకోవడం లేదు.







## రహదారిపైనే నిరీక్షణ ప్రయాణికులకు తప్పని పడిగాపులు

విజయవాడ, హైదరాబాద్, భువనగిరి పట్టణాలకు వెళ్లేందుకు చిట్యాల పట్టణం ముఖ్య కూడలిగా ఉం ది. కానీ, ఇక్కడ ఆర్టీసీ బస్ స్టేషన్ ఉన్నప్పటికీ బస్సులు లోపలికి వచ్చి వెళ్లడం లేదు. దీంతో ప్రయాణికులు బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న హైవే పైనే పడిగాపులుగాస్తు నిలబడాల్సి వస్తోంది. భువనగిరికి కివెళ్లే వాటితోపాటు దిల్ సుఖ్ నగర్ వరకు వెళ్లే బస్సులు మాత్రమే ఆర్టీసీ బస్ స్టేషన్ లోపలికి వచ్చి వెళుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ ఇమ్లీబన్ వరకు వెళ్లే ఏ బస్సైనా చిట్యాలలోని ఆర్టీసీ బస్ స్టేషన్ లోపలికి రావడం లేదు. ముఖ్యంగా సూర్యాపేట, కోదాడ, మిర్యాలగూడ ఆర్టీసీ డిపోల నుంచి వెళ్లే చిట్యాల బస్ స్టేషన్ ఎదుట హైవేపై బస్సు కోసం నిల్చున్న ప్రయాణికులు కొన్ని ఎక్స్ప్రెస్ సర్వీసులకు చిట్యాల బస్ స్టాప్ లోకి వెళ్లి ఆగి ప్రయాణికులను వెక్కించుకుని వెళ్లా ల్సి ఉండగా ఆగకుండానే వెళుతుండగా, మరికొన్నింటిని మాత్రం బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న హైవేపైనే నిలుపుతున్నారు. దీంతో రోజూ హైదరాబాద్ వైపు వెళ్లే వందలాది ప్రయాణికులు హైవే పైనే బస్సుల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో హైవే పైన ఆపిన బస్సులను ఎక్కేందుకు ప్రయాణికులు రోడ్డు క్రాసింగ్కు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం ఉండడంతో రద్దీ పెరిగిందని, హైవే పైనే బస్సులు ఆగుతుండడంతో మహిళలు బస్సులు ఎక్కేందుకు ఇబ్బందులు పడుతున్నారని పలువురు అంటున్నారు

## బస్టాండ్లో తాగునీటికి ఇబ్బందులు


చిట్యాల ఆర్టీసీ బస్టేషన్లో ప్రయాణికులు తాగు నీటికి ఇబ్బందులు పడుతున్నారు. బస్ స్టేషన్ ఆవర ణలో తాగునీటిని అందించేందుకు నల్లాలతో కూడిన ట్యాంకు ఉంది. అయినప్పటికీ ఆ ట్యాం కుకు నీరు సరఫరా కావడం లేదు. దీంతో ఆ ట్యాంకు నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి అన్ని రకాల బస్సు సర్వీసు లు బస్టేషన్ లోపలికి వచ్చి తమను ఎక్కించుకొని వెళ్లడంతోపాటు బస్టేషన్లో తాగునీటి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## బస్సులన్నీ బస్టాండ్లోకి వచ్చేలా చూడాలి

హైవేపై ఉన్న చిట్యాల పట్టణం మీదుగా ప్రయాణించే ఆర్టీసీ బస్ స్టేషన్ లో విద్యుత్ లైట్ లేక, అదేవిధంగా బస్సులన్నీ స్థానిక బస్ స్టేషన్లో లోపలికి వచ్చి వెళ్లడం లేదు. దీంతో ప్రయాణికులంతా హైవేపైనే ఆపుతున్న బస్సులను ఎక్కేం దుకు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బస్ స్టేషన్ లో లైట్స్, అన్ని డిపోల బస్సులన్నీ బస్టేషన్లోపలికి వచ్చి వెళ్లేలా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# 'మా ఆయన బెట్టింగ్ మానేయాలి'



**హన్మకొండ అక్షిత ప్రతినిధి**

హన్మకొండలో మేడారం హుండీ లెక్కింపు నడుస్తోంది. ఈ సందర్భంగా ఆసక్తికర విషయం బయట పడింది. సాధారణంగా భక్తులు హుండీల్లో కానుకలు, నగదు వేస్తుంటారు. కానీ ఓ మహిళ వినూత్నంగా తన కోరికలను చిట్టీపై రాసి హుండీలో వేసింది. 'మా ఆయన బెట్టింగ్ మానేయాలి, మా అక్క కొడుక్కి ఐఐటీలో సీటు రావాలి' అని అందులో పేర్కొంది. ఇందుకు సంబంధించిన ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది.

# తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా పరిటాల

- నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు తాడూరి శ్రీనివాస్
- ధన్యవాదాలు తెలిపిన పరిటాల రవి కుమార్ గౌడ్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు: గా కప్పల రవి అలియాస్ పరిటాల రవి ని ఎంపిక చేసినట్లు రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఇంఛార్జి ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు తాడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్మితమౌతున్న బీసీ ఐక్యత, సమస్యల గపట్ల పోరాడే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు మరియు భువనగిరి పార్లమెంటు ఇంఛార్జి గా పరిటాల రవి నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారని, ఆదివారం రోజు రామన్నపేట పరిటాల ఎస్టేట్ లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు నియామకం పత్రం అందజేశారు. అనంతరం పరిటాల రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ బిసి కులాల అభ్యున్నతి, వారి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తూ ముందుకు సాగుతానని, నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క సభ్యునికి ధన్యవాదాలు తెలియజేశారు.

# కాంగ్రెసు ప్రభుత్వం అభయ హస్తం ఆరు క్యారెంటీలు అద్భుతం

- జి ఇందర స్త్రీ నిది తెలంగాణ రాష్ట్రం అధ్యక్షురాలు

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం మహిళల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు అద్భుతం అని స్త్రీనిధి తెలంగాణ రాష్ట్రం అధ్యక్షురాలు ఇందిర అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ద్వారా మహిళలతోపాటు ఆర్టీసీ లాభాల్లో నడుస్తున్నది. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఆస్పత్రి ఖర్చులు ప్రభుత్వం అందించడం మహిళా సంఘాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ ఉచిత విద్యుత్ అందించడం. 500 కి గ్యాస్ సిలిండర్ కుటుంబ ఆర్థిక కష్టాల నుండి మహిళా సంఘాలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అన్నారు. ప్రతి మహిళా సంఘ సభ్యురాలకు 2500, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేయడం ప్రతి మహిళా సంఘ సభ్య రాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ పథకం ద్వారా లక్ష 16 రూపాయలువేల తులం బంగారం ఆమె అన్నారు. ఇల్లు ఇండ్లు ఇవ్వన్నట్టు ప్రభుత్వం తెలియజేయడంతో మహిళ సంఘాల ఆర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బిజేపి డివిజన్ అధ్యక్షునిగా విప్ప సుధాకర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**



12వ డివిజన్ బిజేపి పార్టీ అధ్యక్షుని గా విప్ప సుధాకర్ ను ఎన్నుకున్నట్టు సుధాకర్ తెలిపాడు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు జిల్లా ప్రదాన కార్యదర్శి బాకం హరిశంకర్ లకు డివిజన్ నాయకులకు ఎన్నికకు సహకరించిన అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ సిద్ధాంతాలకు ఎదుగుదలకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమములో డివిజన్ నాయకులు బికే,రాజు యాదవ్ మురళి రాజు కట్టమల్లు యాదవ్ బీఎస్ రాజు.యాదవ్ సృజన్ నవీన్. రవికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ,సిపి నీ మర్యాదపూర్వకంగా కలిసిన రఘునాథపల్లి ఎస్ఐ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన డి నరేష్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిసి మొక్క ను అందజేశారు.

# ట్యాంక్ బండ్ పై జయశంకర్ సార్ విగ్రహం పెట్టాలి

**వరంగల్ ,అక్షిత బ్యూరో :**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని హైదరాబాదులోని ట్యాంకు బండ్ పై ప్రతిష్టించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినారు. తెలంగాణ ఉద్యమానికి దశ దిశ చూపించి ఉద్యమానికి ఊపిరి ఊదిన జయశంకర్ సార్ విగ్రహాన్ని ట్యాంక్ బండపై పెట్టాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేద నే విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాం. జయశంకర్ సార్ ని సమున్నతంగా గౌరవించుకునే విధంగా జయశంకర్ సార్ విగ్రహాన్ని ట్యాంక్ బండపై ప్రతిష్టించే విషయంలో సానుకూలమైన నిర్ణయాన్ని తొందర్లోనే ప్రకటిస్తారని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో,డా ఎర్రబోజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పోలియో రహిత జిల్లాగా జనగామను తీర్చిదిద్దుటకు కృషి....

## జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ రిజ్వాన్ భాష షేక్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





జనగామ జిల్లాను పోలియో రహిత జిల్లాగా మార్చుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.ఆదివారం నాడు, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో తన కుమారుడు అర్జాన్ ఫాజ్ కు ఆయన సతీమణి డాక్టర్ అమ్రీన్ తో కలిసి



మొదటిసారిగా పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లాను పోలియో రహిత జిల్లాగా మార్చుటకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పక్కా ప్రణాళికతో వైద్య సిబ్బందికి తగు సూచనలు జారీ చేసి చర్యలు తీసుకున్నామని అన్నారు.జిల్లాలో (293) పల్స్ పోలియో కేం ద్రాలు, (16) మొబైల్ టీమ్స్, (76) హై రిస్క్ ప్రాంతాలు (29) రూట్లలో (1172) మంది వైద్య సిబ్బందితో పల్స్ పోలియో చుక్కలు వేయుటకు పక్క ప్రణాళిక రూపొందించామన్నారు.ఈ రోజు పల్స్ పోలియో చుక్కలు వేయించుకొని వారినీ గుర్తించి ఇంటింటికి తిరిగి చుక్కలు వేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పోస్టింగ్ వచ్చాక మొదటిసారి తన కుమారుడికి పోలియో చుక్కలు వేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అప్పుడే పుట్టిన పాప నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ విధిగా బాధ్యత యుతంగా ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. జిల్లాలో ఈరోజు నుండి మూడు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ సుగుణాకర్ రాజు, రవీందర్ గౌడ్, సుధీర్ కుమార్, సంధ్య, జనార్ధన్, స్థానిక ఎంపీటీసీలు నరసింహులు, రాజు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన వరంగల్ నగర మేయర్

**వరంగల్,అక్షిత బ్యూరో:**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలసి నగర మేయర్ గుండు సుధారాణి హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.గ్రేటర్ వరంగల్ నగర అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ని ఈ సందర్భంగా మేయర్ కోరారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# బధిరులకు మెరుగైన సంకేత భాష అందేదెన్నడు ?



2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం 40 శాతం వైకల్యం కలిగిన వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పొందేందుకు అర్హులు. కానీ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు మూగ, చెవిటి వికలాంగులకు 51 శాతం వైకల్య ధ్రువీకరణ పత్రం ఉంటేనే ప్రభుత్వ పథకాలు ఇస్తున్నాయి. అంటే 2016 ఆర్‌పిడబ్ల్యుడి చట్టాన్ని తుంగలో తిక్కుతున్నట్లే. 40 శాతం వైకల్యం కలిగిన మూగ చెవిటి వికలాంగులకు సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. బధిరుల కోసం సైన్ లాంగ్వేజ్ పాఠశాలలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాల సమాచారం, జీవోలు సైన్ లాంగ్వేజ్‌లో తేవాలి. మాటలు రావడానికి వినికిడి అత్యంత కీలకం. మనిషి మనుగడ సాగించాలంటే వినికిడి మూలమనే విషయాన్ని గుర్తించకపోవడం వలన పుట్టిన శిశువుల్లో అనేక మంది మూగ, చెవిటి పిల్లలుగా మారుతున్నారు. అందుకే వినికిడి లోపాన్ని గుర్తించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ 2007లో మార్చి 3ను అంతర్జాతీయ వినికిడి దినోత్సవంగా ప్రకటించింది. వినికిడి లోపానికి గురైన వారికి మెరుగైన చికిత్స, వినికిడి సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ప్రజలలో అవగాహన కల్పించడమే ప్రపంచ వినికిడి దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. ప్రపంచ జనాభాలో 20 శాతం కంటే ఎక్కువ మంది వినికిడి సమస్య కలిగి ఉన్నారు. 2050 నాటికి 700 మిలియన్ల మంది ప్రజలు వినికిడి లోపం కలిగి ఉంటారని అంచనా. 1000 మందిలో 1-3 మంది పిల్లలు వినికిడి లోపంతో పుడుతున్నారని, ప్రతి వెయ్యి మందిలో ఒకరిద్దరు బాల్యంలోనే శాశ్వత వినికిడి లోపంతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ప్రస్తుతం 110 కోట్ల మంది యువత వినికిడి లోపంతో బాధపడుతున్నారని అంచనా. 34 మిలియన్ల మంది పిల్లలు వినికిడి లోపం కలిగి ఉన్నారు. వినికిడి లోపం కలిగిన వారిలో 60 శాతం మందికి వినికిడి లోపం నివారించడానికి అవకాశం ఉంది. ప్రజల ఆరోగ్యాలను ప్రభావితం చేస్తున్న అనేక అంశాలలో వినికిడి సమస్య కూడా ఒక్కటి. పెద్ద శబ్దానికి గురికావడం, వృద్ధాప్యం, జ్వరాలు, చెవి ఇన్ఫెక్షన్లు వంటి కారణాలతో వినికిడి సమస్య ఏర్పడుతుంది. వినికిడి లోపం వలన అనేక మంది శారీరకంగా, మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. వినికిడి లోపం కలిగిన వారిలో 80 శాతం మందికి పైగా వినికిడి లోపం నివారణ కోసం ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు అందుబాటులో లేవు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వినికిడి లోపం కలిగిన విద్యార్థులకు పాఠశాలలు అందుబాటులో లేవు. పుట్టిన ప్రతి శిశువుకు వినికిడి పరీక్షలు చేయించాలి. ఆటోఎకోస్టిక్ ఎమిషన్ పరీక్ష చేసి వినికిడి సామర్థ్యాన్ని గుర్తించాలి. వినికిడి సామర్థ్యం 30 డిసిబెల్స్ కంటే ఎక్కువ ఉంటే భవిష్యత్తులో వినికిడి లోపం ఏర్పడే ప్రమాదం ఉంటుంది. బ్రెయిన్ స్టెమ్ ఎవకోడ్ రెస్పాన్స్ ఆడియోమెట్రి (బేరా) పరీక్ష ద్వారా వినికిడి లోపం ఎంత ఉందో తెలుస్తుంది. వినికిడి లోపాన్ని ముందే గుర్తిస్తే వినికిడి పరికరాలు వాడడం, కాక్లియర్ ఇంప్లాంట్ అమర్చడం వలన వినికిడి లోపం కలిగిన పిల్లలు కూడా అందరి పిల్లలతో సమానంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఇండియాలో వినికిడి లోపం సమస్య రోజురోజుకు తీవ్రమవుతున్నది. నేషనల్ శాంపిల్ సర్వే రిపోర్ట్ ప్రకారం ప్రతి లక్ష మందిలో 291 మంది తీవ్రమైన వినికిడి లోపం కలిగి ఉన్నారని, 14 ఏళ్ల లోపు చిన్నారుల్లో వినికిడి లోపం తీవ్రత ఎక్కువగా ఉందని అంచనా. దేశంలో ప్రతి సంవత్సరం సుమారుగా 30,000 మంది వినికిడి లోపంతో పుడుతున్నారని అంచనా. 50 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్న డయాబెటిక్ వ్యాధిగ్రస్థుల్లో 70 శాతం మందికి వినికిడి లోపం ఉంది. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వాహనాలు పెరగడం వలన, తీవ్రమైన శబ్ద కాలుష్యం వలన వినికిడి లోపం ఏర్పడడానికి మరో కారణం. వినికిడి లోపాన్ని గుర్తిస్తే తగ్గించడానికి అవకాశం ఉంది. పిల్లలు తల్లి కడుపులో ఉండగానే 16 వారాల గర్భ సమయంలోనే శబ్దాలను వినడం, పుట్టిన వెంటనే తల్లి గొంతును గుర్తుపట్టడం జరుగుతుంది. కొద్దిమంది పిల్లల్లో పుట్టుకతోనే వినికిడి లోపం ఉంటుంది. టీవీ సౌండ్ పెద్దగా పెట్టడం, దూరం నుండి పిలిస్తే పలకకపోవడం వంటి సమస్యలను పిల్లల వయస్సుతో పాటు వచ్చే మార్పులలో తేడా కన్పిస్తే వినికిడి లోపం ఉందో లేదో గమనించవచ్చు. వినికిడి లోపానికి మందు లేదు. వినికిడి పరికరాలు వాడడమే పరిష్కారం. ఇయర్‌ఫోన్స్ అతిగా వాడడం వలన వినికిడి శక్తి కోల్పోవడంతో పాటు మానసిక ఇబ్బందులు, అసహనం, జ్ఞాపకశక్తి కోల్పోవడం, నిద్ర లేకపోవడం, తలనొప్పి వంటి సమస్యల బారిన పడుతున్నట్లు అనేక సర్వేల్లో వెల్లడైంది. భారత ప్రభుత్వం 2000 ఫిబ్రవరిలో తీసుకువచ్చిన శబ్ద కాలుష్య చట్టం ప్రకారం పారిశ్రామిక ప్రాంతాల్లో పగటి పూట 75 డెసిబుల్స్, రాత్రి పూట 70 డెసిబుల్స్, వాణిజ్య ప్రాంతాల్లో పగటి పూట 65 డెసిబుల్స్, రాత్రిపూట 55 డెసిబుల్స్, నివాస ప్రాంతాల్లో పగటి పూట 55 డెసిబుల్స్, రాత్రి పూట 45 డెసిబుల్స్, నిశ్శబ్ద ప్రాంతాల్లో పగటి పూట 50 డెసిబుల్స్, రాత్రి పూట 40 డెసిబుల్స్ పరిమితి మాత్రమే ఉండాలి. కానీ విద్యాసంస్థలు, హాస్పిటళ్లు, కోర్టు భవనాలున్న ప్రాంతాల్లో 100 మీటర్ల దూరం వరకు నిశ్శబ్ద జోన్లుగా ప్రభుత్వం తీర్మానం చేసింది. వీటిని అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వాలది. 2000 సంవత్సరంలో ప్రభుత్వం ఆమోదించిన చట్టం అమలు, పర్యవేక్షణ లేకపోవడంతో శబ్ద కాలుష్యం తీవ్రత పెరగడం వలన వినికిడి లోపం ఏర్పడుతుంది. శబ్ద కాలుష్యాన్ని నియంత్రిన పెంచాల్సిన అవసరం ఉంది. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం 40 శాతం వైకల్యం కలిగిన వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పొందేందుకు అర్హులు. కానీ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు మూగ, చెవిటి వికలాంగులకు 51 శాతం వైకల్య ధ్రువీకరణ పత్రం ఉంటేనే ప్రభుత్వ పథకాలు ఇస్తున్నాయి. అంటే 2016 ఆర్‌పిడబ్ల్యుడి చట్టాన్ని తుంగలో తిక్కుతున్నట్లే.

## అత్యధికంగా 98.6 శాతం క్లెయిమ్‌ల సెటిల్‌మెంట్

### ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ వెల్లడి

ముంబయి :

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో బీమా పరిశ్రమలోనే తమ సంస్థ అత్యుత్తమ క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తిని నమోదు చేసిందని ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తెలిపింది. పాలసీదారుడు అకాల మరణం చెందితే కుటుంబాలకు ఆర్థిక మద్దతును నిర్ధారించడానికి ఇది తమ సంస్థ చేసిన వాగ్దానం అని పేర్కొంది. గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో 98.52 శాతం క్లెయిమ్‌ల పరిష్కారం చేసినట్లు తెలిపింది. 2023 జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో 98.10 శాతం, రెండో త్రైమాసికంలో 98.14 శాతం క్లెయిమ్‌లను పరిష్కరించినట్లు పేర్కొంది.

## ప్రత్యేక సెషన్‌లో మార్కెట్లకు లాభాలు

ముంబయి :


భారత స్టాక్ మార్కెట్లలో శనివారం నిర్వహించిన ప్రత్యేక సెషన్‌లో లాభాలను నమోదు చేశాయి. సెన్సెక్స్ 61 పాయింట్లు పెరిగి 73,806కు చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 40 పాయింట్లు లాభపడి 22,378 వద్ద ముగిసింది. సెన్సెక్స్, నిఫ్టీ రెండూ కొత్త జీవన కాల గరిష్ఠాలకు చేరాయి. ఉదయం 9.15 గంటల నుంచి 10 గంటల వరకు తొలి సెషన్ జరగ్గా.. ఉదయం 11.30 నుంచి 12.30 మధ్య మరో సెషన్‌ను నిర్వహించారు. ప్రాథమిక సైట్‌లో ఏమైనా లోపాలు తలెత్తితే ఎదుర్కొనే సన్నద్ధతను పరీక్షించేందుకు ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్ విభాగాల్లో ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహించాయి. తొలుత ప్రాథమిక సైట్‌లో ట్రేడింగ్ జరపగా.. తర్వాత డిజాస్టర్ రికవరీ సైట్‌లో ట్రేడింగ్ జరిపారు.



# పొంతన లేని జిడిపి లెక్కలు

### పడిపోయిన ఆదాయ, వినిమయం అయినా వృద్ధి గణంకాల ఉరకలు..?

**అనేక వినియోగదారుల ఉత్పత్తుల కంపెనీలు డిమాండ్ కొరతను ఎదుర్కొంటున్నాయి. దిగుమతుల్లోనూ భారీ తగ్గుదల, వ్యయాల్లో తగ్గుదలను సూచిస్తున్నాయి. 2023 డిసెంబర్ త్రైమాసికంలో దిగుమతులు 22 శాతం పతనం కాగా.. ఎగుమతుల్లో స్వల్పంగా 0.9 శాతం పెరుగుదల ఉంది.**



న్యూఢిల్లీ :

మోడీ సర్కార్ విడుదల చేసిన జిడిపి గణంకాలకు వాస్తవ అంశాలకు అమాంతం పొంతన లేకుండా పోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో జిడిపి 8.4 శాతం పెరిగిందని ఎన్ఎస్ఒ గణంకాలు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ లెక్కలు గృహ వినియోగం, ఆదాయ పరిస్థితి వాస్తవికతకు విరుద్ధంగా ఉన్నాయి. గడిచిన నాలుగేళ్లలో వాస్తవ ఆదాయాల్లో కేవలం 3 శాతం మాత్రమే పెరుగుదల ఉందని 11 ఏళ్ల తర్వాత జాతీయ వ్యయ సర్వే (2022-23) విడుదల చేసిన లేబర్ ఫోర్స్ సర్వే (పిఎల్ఎఫ్ఎస్)లో పేర్కొంది.

ప్రయివేటు వినిమయంలో 0.7 శాతం తగ్గుదల నమోదయ్యింది. ప్రజల ఆదాయాలు, వ్యయాలు, పొదుపు అంశాలు బలమైన వృద్ధిని తెలియజేస్తాయి. కానీ.. ప్రజల ఆదాయాల్లో పెద్ద పెరుగుదల లేకపోగా.. ఖర్చులు అమాంతం పెరగడంతో పొదుపు స్థాయిలు తగ్గిపోయాయి. రోడ్లు, రైల్వేలు, రక్షణ రంగ తదితర మౌలిక రంగ వసతులు 5.2 శాతం పెరుగుదల ఉండొచ్చని ఇటీవలి మధ్యంతర బడ్జెట్‌లో కేంద్రం అంచనా వేసింది. ఇది కూడా దేశీయ డిమాండ్‌లో తగ్గుదలను చూపిస్తోంది. గడిచిన జనవరిలో ఎనిమిది ప్రధాన మౌలిక రంగాల వృద్ధి 3.6 శాతానికి పరిమితమై.. 15 నెలల కనిష్ఠాన్ని తాకింది. రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, విద్యుత్తు తదితర రంగాల్లో పనితీరు పేలవంగా చోటు చేసుకుందని స్వయంగా కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన గణంకాల్లో తేలింది. దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో ఏకంగా 40.27 శాతం వాటా కలిగిన ఎనిమిది అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగాలు పేలవ ప్రదర్శన కనబర్చుతుంటే.. మరోవైపు జిడిపి భారీగా పెరగడం బిజెపి సర్కార్ మాయాజాలాన్ని స్పష్టం చేస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి డిసెంబర్‌లో ఎఫ్‌డిఐల్లో ఏకంగా 13 శాతం పతనమై 32.03 బిలియన్ డాలర్లకే పరిమితమయ్యాయి. కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, ట్రేడింగ్, సేవలు, టెలికం, ఆటో, ఔషధ, రసాయన రంగాల్లో ఎఫ్‌డిఐలు దిగజారినట్లు తేలింది. ఆదాయాలు తగ్గడం, దిగుమతుల్లో పతనం, ఎగుమతులు అంతంత మాత్రమే, ఎఫ్‌డిఐల్లో క్షీణత నేపథ్యంలో మరోవైపు జిడిపి అమాంతం పెరుగుదల తీవ్ర అనుమానాలకు దారి తీస్తోంది.

## భారత యాప్‌లను తొలగించడం తప్పు

### గూగుల్ ప్లే స్టోర్‌పై కేంద్ర మంత్రి ఆగ్రహం



న్యూఢిల్లీ :

గూగుల్ తన ప్లే స్టోర్ నుంచి 10 భారతీయ యాప్‌లను తొలగించాలనే చర్య తప్పని కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అభివృద్ధి చెందుతున్న స్టార్టప్‌లను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. గూగుల్ అధికారులతో చర్చ జరిపిన తరువాత సానుకూలమైన ఫలితం రావచ్చని, తప్పకుండా ఈ కంపెనీలను రక్షించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయమై టెక్ కంపెనీ, సంబంధిత స్టార్టప్‌ల ప్రతినిధులతో సోమవారం భేటీ కానున్నామని మంత్రి తెలిపారు. సర్వీస్ ఫీజు చెల్లింపులపై వివాదాల నేపథ్యంలో గూగుల్ భారతీయ కంపెనీల యాప్‌లను తొలగించాలని నిర్ణయించింది. ఇందులో మాట్రిమోనీ.కామ్, షాదీ.కామ్, ఇన్ఫోఎడ్జ్, అన్‌అకాడమీ, ఆహా, డిస్నీ హాట్‌స్టార్, ట్రూలీ మ్యాడ్లీ, క్వాక్‌క్వాక్, స్టేజ్, కుటుంబ్, టెస్ట్‌బుక్ ఉన్నాయి.

## కేంద్రానికి పిఎస్‌యుల బంఫర్ డివిడెండ్

న్యూఢిల్లీ :

ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాలను ప్రయివేటు శక్తులకు తెగనమ్మడానికి ఎప్పుడూ ఆసక్తి చూపే బిజెపి సర్కార్ ఖజానాకు అవే పిఎస్‌యులు ఊపిరిపోస్తున్నాయి. ఆ సంస్థలు అంచనాలు మించి రికార్డ్ స్థాయిల్లో డివిడెండ్‌లను అందిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) తొలి 11 మాసాల్లో కేంద్ర ప్రభుత్వానికి విత్త యేతర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు భారీ డివిడెండ్‌ను ప్రకటించాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ గణంకాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.51,556 కోట్ల డివిడెండ్‌ను అందించాయి. 2023-24లో విత్తయేతర పిఎస్‌యుల నుంచి రూ.50వేల కోట్ల డివిడెండ్ రావొచ్చని గత నెలలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో కేంద్రం అంచనా వేయగా.. అంతక్రితం తొలుత రూ.43,000 కోట్లు అందవచ్చని మోడీ సర్కార్ భావించింది. ఈ అంచనాలకు భిన్నంగా ఇప్పటికే అత్యధికంగా డివిడెండ్ ఆదాయాలు కేంద్రానికి చేరాయి. మరో నెల రోజుల్లో ఇంకా అనేక సంస్థలు డివిడెండ్‌ను ప్రకటించనున్నాయి. "ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి డివిడెండ్ రాబడి 55,000 కోట్లకు మించవచ్చు. విద్యుత్ వంటి వివిధ రంగాలలోని సిపిఎస్‌యులు బాగా పనిచేస్తున్నాయి." అని ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23లో రూ.43వేల కోట్ల డివిడెండ్ అంచనా వేయగా.. రూ.59,533 కోట్లు ప్రకటించాయి. సంవత్సరంలో డివిడెండ్‌లను అందించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాయి. పిఎస్‌యుల్లో వాటాల విక్రయాన్ని వేగవంతం చేయడం గమనార్హం.

# బీబీ పాటిల్ వెంట నడిచేదెవరూ..





- బిఆర్ఎస్ నుండి బిజేపిలో చేరిన 24 గంటలోనే టికెట్ కేటాయింపు..
- కొంతకాలంగా బిజెపి ని అంటిపెట్టుకొని ఉన్నవారి ఆశలు గల్లంతు..
- పాటిల్ కు టికెట్ కెటాయింపుపై బిజేపిలో భగ్గుమంటున్న అగ్రజ్వాలలు
- బిఆర్ఎస్ నేతలకు ఫోన్ చేసి బిజేపిలోకి ఆహ్వానిస్తున్న బీబీ పాటిల్..

అందోలు, అక్షిత ప్రతినిధి :

జహీరాబాద్ బిఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్ అనూహ్యంగా బిఆర్ఎస్ పార్టీని వీడి బిజేపిలో చేరి బిఆర్ఎస్ పార్టీకి షాక్ ఇవ్వడంతో పాటు జహిరాబాద్ టికెట్ పై ఆశలు పెట్టుకున్న బిజేపి నేతలకు కూడా ఝలక్ ఇచ్చాడు. బిజేపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ చూగ్ సమక్షంలో పార్టీలో చేరిన 24 గంటలోనే బీబీ పాటిల్ కు టికెట్ కెటాయించడంతో ఒక్కసారిగా స్థానికంగా బిజేపి క్యాడర్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. బీబీ పాటిల్ సైతం టికెట్ కెటాయించిన వెంటనే మద్దతుదారులను కూడగట్టే ప్రయత్నాలు ప్రారంభించాడు. బీబీ పాటిల్ జహీరాబాద్ లోక్ సభ స్థానం నుండి 2014, 2019 వరుస పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికయ్యారు.రెండు పర్యాయాలు ఎంపీగాపనిచేయడంతో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బిఆర్ఎస్ నాయకులతో సన్నిహిత సంబందాలు ఏర్పడడంతో వారి మద్దతును కోరడంతో పాటు పార్టీ మార్పు ద్వారా బిజేపిలోకి తీసుకువచ్చేందుకు తన అనుచరులతో కలిసి ప్రణాళికలు రచిస్తున్నారు. పదేళ్లు పాటిల్ తో కలిసి పనిచేసిన ద్వితీయ శ్రేణి బిఆర్ఎస్ నాయకులు కొందరూ బిఆర్ఎస్ పార్టీలో ఉండాలా..?బిజేపిలో చేరాలా..? అనే ఆలోచనలో పడ్డారు. బీబీ పాటిల్ స్వంత అసెంబ్లీ నియోజకవర్గమైన జుక్కల్ నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు పార్టీని వీడనున్నట్లు ప్రచారం సాగుతోంది.

**- స్వంతపార్టీనేతల సహకారం అందేనా..?**

జహీరాబాద్ లోక్ సభ నుండి పోటీచేసేందుకు బిజేపి పార్టీ తరపున అరడజన్ మంది ఆశలు పెట్టుకొని కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తు వచ్చారు. ప్రజల్లోకి వెళ్లేందుకు ఎవరికివారుగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ అధిష్టానం దృష్టిలో పడేందుకు విశ్వప్రయత్నాలు సాగించారు. తనకే టికెట్ అంటూ వారి అనుచరుల దగ్గర చెప్పుకుంటూ ఎవరికి వారుగా ప్రచారం చేసుకున్నారు.జహీరాబాద్ లోక్సభ బిజేపి అభ్యర్థిగా తానే బరిలో ఉంటున్నాననే సందేశం ప్రజలకు చేరవేసేలా పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా పోస్టర్లను అతికించేశారు. మాజీ కేంద్ర మంత్రి ఆతే నరేంద్ర కుమారుడు ఆలే భాస్కర్, మాజీ ఎంపీ కుమారుడు జైపాల్ రెడ్డి, పైడి ఎల్లారెడ్డి, పైళ్ల క్రిష్ణారెడ్డి, సురేష్ రెడ్డి తో పాటు మరో ముగ్గురు నేతలు టికెట్ను ఆశించారు. ఇంతలోనే బీబీ పాటిల్ బిఆర్ఎస్ పార్టీని వీడి బిజేపిలో చేరడం, ఆయనకే టికెట్ కెటాయించడం ఒక్కరోజులోనే జరిగిపోయింది. దీంతో జహీరాబాద్ లోక్ సభ టికెట్ఆశిస్తున్న నేతల ఆశలు గల్లంతవడంతో వారు నిరుత్సాహానికి గురిచేసింది. వారు అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి బీబీ పాటిల్ కు ఏ మేరకు సహకరిస్తారు.. లేక సైలెంట్ గా ఉండిపోతారా..? పార్టీ మారుతారా అనేది వేచి చూడాల్సిందే.

**- లోక్సభ పరిధిలో ఒకే అసెంబ్లీ స్థానంలో బిజేపి గెలుపు..**

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అందోలు, నారాయణఖేడ్, జహీరాబాద్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి, కామారెడ్డి ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జహీరాబాద్, బాన్సువాడ, కాంగ్రేస్ అందోలు, నారాయణఖేడ్, జుక్కల్, ఎల్లారెడ్డి, కామారెడ్డిలో బిజేపి అభ్యర్థిగా పోటీచేసిన వెంకటరమణరెడ్డి గెలుపొందాడు. 2014, 2019 ఎన్నికల్లో ఆయన సమీప ప్రత్యర్థి కాంగ్రేస్ పార్టీయే. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా బీబీ పాటిల్ 4,34244 ఓట్లతో మొదటి స్థానంలో, కాంగ్రేస్ అభ్యర్థి మదన్మోహన్ రావు 4,28015 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచాడు. బిజేపి అభ్యర్థిగా బండారు లక్ష్మారెడ్డి 1,38947 ఓట్లను సాధించి మూడో స్థానానికి పరమితమాయ్యడు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రేస్ పార్టీకి 5,48,348 ఓట్లు,బిఆర్ఎస్ కు 5,30,194 ఓట్లు , బిజెపి కి 1,72,575 ఓట్లు వచ్చాయి.

**పాటిల్ పార్టీ మార్పుకు కారణమేంటి..?**

బీబీ పాటిల్ మొదటి నుండి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ అడుగు జాడల్లో నడుస్తూ విదేయుడిగా పేరుతెచ్చుకున్నాడు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ సమావేశాల్లో పాల్గొని బిజేపి పై అనేకమార్లు విమర్శలు గుప్పించిన పాటిల్ అదే పార్టీలో చేరడంపై అందరూ చర్చించుకుంటున్నారు. అసెంబ్లీఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి చెంది అధికారాన్ని కోల్పోవడంతో బీబీ పాటిల్ పార్టీ మారినట్లుగా ఒకవైపు ప్రచారం సాగుతుండగా, జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల బిఆర్ఎస్ అగ్రనాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో మీ గెలుపుకొరకు పనిచేయాలంటే మేము అడిగినంత మాకు ముట్టజెప్పాలని డిమాండ్ చేయడం బీబీ పాటిల్ పార్టీ మారేందుకు ఒకింత కారణమణే షికార్లు పుకార్లు మరోవైపు వినిపిస్తున్నాయి.

# ఆదిలాబాద్ కమలం ఎంపీ సీట్ రేసులో అభినవ్ సర్దార్ ముందంజ

**బీజేపీ చూపు...అభినవ్ సర్దార్ వైపు..**

**సామాజిక సేవలోనూ ముందున్న యువ నాయకుడు**

**లోకసభ టికెట్ ఆశావాహుల్లో ముందు వరసలు అభినవ్ సర్దార్**

**కేంద్ర స్థాయిలో బిజెపి అగ్ర నేతలతో టచ్ సినీ పెద్దల మద్దతు**

**కమలం పార్టీ హైకమాండ్ పరిశీలనలు అభినవ్ సర్దార్**

**ఆదిలాబాద్ ఎంపీ బరిలో యువనేత అభినవ్ సర్దార్**





అదిలాబాద్ బ్యూరో అక్షిత:-

అదిలాబాద్ జిల్లా ఎంపీ టికెట్ ఆశవాహుల్లో ముందు వరుసలో అభినవ్.. చాప క్రింద నీరులా పావులు కదుపుతున్న వైనం.. కేంద్ర స్థాయిలో అగ్రనేతలతో టచ్.. సినీ పరిశ్రమలో మంచి పేరు, సినీ పెద్దల మద్దత్తు.. సామాజికసేవలలో సైతం అగ్రగా మి, అదిలాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ ను అభివృద్ధి చేయడానికి తనదైన వ్యూహంతో ప్రణాళికతో బరిలోకి.. మంచి విజన్ ఉండడ ంతో అభినవ్ కే ఎంపీ టికెట్ ఇచ్చే యోచనలో హైకమాండ్.. అవును చాయ్ వాల దేశ రాజకీయలలో ఈ పదం సృష్టించిన సంచలనం అంత ఇంత కాదు.. అలాంటి మరో చాయ్ వాల ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో సంచలనం సృష్టిస్తున్నాడు.. అదిలాబాద్ పార్లమెంట్ బరిలో దిగేందుకు సిద్ధమవుతున్నాడు.. ఛాయ్ వ్యాపారాన్ని ప్రారంభించి అంచంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర వ్యాప్తంగా చాయ్ వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన "హైద రాబాది ఛాయ్ అడ్డా" ఫౌండర్, చైర్మన్ కేతావత్ అభినవ్ సర్దార్ అదిలాబాద్ రాజకీయాలలో సైతం ప్రకంపనలు సృష్టిస్తున్నారు..

**అభినవ్ సర్దార్ ప్రస్థానం..**

తన పాఠశాల విద్యాభ్యాసాన్ని విజయనగరంలోని కోరుకొండ సైనిక్ స్కూల్ లో పూర్తి చేసిన అభినవ్ సర్దార్, వరంగల్ లో ఇంజనీరింగ్ ,తమిళనాడు లోని తిరిచి నుండి ఎంబీఏ పూర్తి చేశారు.. ఆ తరువాత కోకకోలా సంస్థలో మార్కెటింగ్ మేనేజర్ గా స్థిరపడ్డారు..2006 లో అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం హస్నాపూర్ గ్రామానికి చెందిన శ్రీవేణి ను



వివాహం చేసుకున్నారు.. 15 సంవత్సరాల పాటు వివిధ సంస్థలలో వివిధ హోదాలలో పనిచేసిన సర్దార్ టీ వ్యాపారానికి సంబంధించి వినూత్న ఆలోచనతో 2015 లో హైదరబాది చాయ్ అడ్డా పేరుతో కేఫే ను ప్రారంభించారు.. అనతి కాలంలోనే హైదరాబాద్ నగరంలో హైదరాబాది చాయ్ అడ్డా మంచి పేరు ప్రఖ్యాతలను సంపాదించింది.. రాష్ట్ర వ్యాప్తంగా తన వ్యాపారాన్ని విస్తరించారు అభినవ్ సర్దార్..ఇదే కాకుండా ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వంటి అనేక వ్యాపార రంగాలలో తనదైన శైలిలో రాణిస్తున్నారు అభినవ్ సర్దార్..

**సిని ప్రస్థానం..**

అభినవ్ సర్దార్ కు చిన్ననాటి నుండే సినిమాలపై మక్కువ ఎక్కువ.. ఏదో ఒక రోజు సినిమాలలో నటిస్తానని బలంగా నమ్మేవాడు.. అనుకున్నది సాధించడంలో దిట్ట అయినటువంటి అభినవ్ 2010 లో తేజం సినిమాతో సినీ ఆరంగేట్రం చేశారు.. ఆ తరువాత వరుసగా పలు సినిమాల్లో నటిస్తూ సినీ రంగంలో సైతం తనదైన ముద్రను వేస్తు ప్రత్యేకతను చాటుతు దూసుకుపోతున్నారు.. రీసెంట్ గా రాంఅసుర్, మిస్టేక్ సినిమాలకు కో ప్రొడ్యూసర్ గా సైతం చేశారు.. చిన్న నటుడిగా సినిమాల్లో వచ్చిన అభినవ్ సర్దార్, ప్రస్తుతం అగ్రనటుడిగా, ప్రొడ్యూసర్ గా ఎదిగారు..

**సామాజిక సేవలు..**

కడు పేదరికంలో పుట్టి పెరిగిన అభినవ్ సర్దార్ కు కష్టపడి ఒక స్థాయికి చేరిన తరువాత సమాజానికి ఎంతో కొంత చేయాలనే తపన చిన్ననాటి నుండి ఉండేది.. అలా తను ఉద్యోగం చేస్తున్న నాటి నుండి ఏదో ఒక రూపంలో నలుగురికి సహాయపడడం అలవాటుగా మార్చుకున్నాడు.. సినిమాల్లో వచ్చిన తరువాత హైదరాబాది తల్వార్స్ పేరుతో సెలెబ్రెటీ క్రికెట్ పోటిలను నిర్వహించేవారు.. సెలెబ్రెటీ క్రికెట్ పోటీల ద్వారా వచ్చిన డబ్బులను క్యాన్సర్ పేషెంట్ లతో పాటు వివిధ రుగ్మతలతో బాధపడుతున్న నిరుపేద రోగుల వైద్యం కోసం ఖర్చు చేసే వారు అంతే కాకుండా స్వచ్ఛ హైదరాబాద్ పేరిట సైతం పలు కార్యక్రమాలు నిర్వహించారు.. అదిలాబాద్ జిల్లాలో ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న వారి వివరాలు తన దృష్టికి వస్తే వారి వైద్యం కోసం వారికి ఆర్థిక సహాయం అందిస్తూ వస్తున్నాడు అభినవ్ సర్దార్%ా% ఇటీవల సిరికొండ మండలంలోని కోసుపటేల్ గూడ గ్రామన్ని సందర్శించిన అభినవ్ అక్కడ పిల్లలు పూరిగుడిసె లో చదువుతుండం చూసి చలించిపోయారు వెంటనే తన స్వంత డబ్బులతో అక్కడ పాఠశాల కోసం పక్కా భవనాన్ని నిర్మించి ఇచ్చారు అభినవ్ సర్దార్.. కడు పేదరికంలో జన్మించిన అభినవ్ సర్దార్ కష్టపడి తన జీవిత ఆశయాలను పూర్తి చేసి ఒక స్థాయికి చేరుకున్నాడు.. కాని ఏదో వెలితి.. అనుకున్న దాని కంటే ఎక్కువ స్థాయికి చేరుకున్నా జీవితంలో ఇంకా ఏదో తెలియని వెలితి అభినవ్ ను వెంబడించేది.. సమాజానికి ఏదో చేయాలని, ఎంత చేసిన దొరకని సంతృప్తి వెంటాడింది..ఎంత చేసిన వందలో ఒకరికి మాత్రమే సహాయపడగలమని కాని ఇప్పటికి సమస్యల వలయంలో చిక్కుకుని ఇంకా అభివృద్ధి కి ఆమడ దూరంలో ఉన్న సమాజానికి సేవ చేయాలంటే రాజకీయాలలో చేరాలని నిశ్చయించుకున్నారు అభినవ్ సర్దార్..నిస్వార్థంతో పనిచేసే వాతావరణం కేవలం బీజేపీ పార్టీ లో మాత్రమే ఉంటుందని నమ్మిన అభినవ్ అనుకున్నదే తడువుగా ఈ ఏడాది జనవరిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీ కండువకప్పుకున్నారు.. బీజేపీలో చేరిన వెంటనే తన అత్తగారి ఊరుగల జిల్లా పై దృష్టి సారించారు అభినవ్ సర్దార్..

**అదిలాబాద్ జిల్లానే ఎందుకు..**

నిరుపేద పరిస్థితులలో కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరిన అభినవ్ సర్దార్ తన జీవతంలో తనకంటూ ఉన్న కలలను,



ఆశయాలను పూర్తి చేసుకుని సమాజసేవ కొరకు రాజకీయాలలో చేరిన తరువాత తెలంగాణ రాష్ట్రం మొత్తంలో అత్యంత వెనుకబడిన ప్రాంతం, ఇప్పటికీ కనీస అభివృద్ధికి నోచుకోని ప్రాంతం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అని గుర్తించారు.. అదిలాబాద్ జిల్లాలోనే న్యాయంగా పని చేసి అభివృద్ధి చేసే అవకాశం ఉందని భావించారు.. ఎక్కడ అవసరం ఉందో అక్కడ సేవ చేయలనే సంకల్పంతో అదిలాబాద్ జిల్లాకు చేరుకున్నారు అభినవ్ సర్దార్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ప్రధానంగా విద్య, వైద్యం,వ్యవసాయం, ఉపాధి పై తనదైన శైలిలో నిర్దిష్టమైన విజన్ తో ప్రణాళికను ఏర్పరుచుకున్నారు..

**విద్య..**

అదిలాబాద్ జిల్లాలో విద్య పట్ల నిర్లక్ష్యం ఎక్కువగా ఉందని గుర్తించారు అభినవ్ సర్దార్, ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక స్థాయి విద్య సరిగ్గా పిల్లలకు అందడం లేదని , అదే విధంగా హైస్కూల్ విద్యనభ్యసించిన తరువాత చాల మంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్న పరిస్థితిని గుర్తించారు.. హైస్కూల్ విద్య తరువాత సరైన అవగాహన లేక ఏమి చేయాలో తెలియక చదువుకు దూరమవుతున్న వారున్నారని గుర్తించారు అభినవ్ ఇందుకోసం ప్రాథమిక స్థాయిలోనే నవోదయ వంటి పోటి పరీక్షల కోసం నిరుపేద విద్యార్థులు సైతం సన్నద్ధమయ్యేలా పోటీ పరీక్షల గైడెన్స్ అకాడమీ ను ఏర్పాటు చేస్తానని కృతనిశ్చయంతో ఉన్నారు అభినవ్ సర్దార్ అదే విధంగా అభినవ్ సర్దార్ కెరీర్ గైడెన్స్ అకాడమీ ను ఏర్పాటు చేసి ఎస్సెస్సీ మరియు ఇంటర్మీడియట్ తరువాత ఏ కోర్సులను ఎంచుకోవాలో, సరైన దారిని ఎలా ఎంచుకోవాలో, మెడిసిన్, ఇంజనీరింగ్ మాత్రమే కాకుండా ఎన్నో ఇతర కోర్సుల ద్వారా ఉన్నతమైన ఉద్యోగాలను ఎలా పొందవచ్చో వంటి అంశాలతో నిత్యం అవగాహన తరగతులను ఏర్పాటు చేయనున్నారు అభినవ్ సర్దార్.. అదే విధంగా గిరిజనులు ఎక్కువగా ఉన్న ఈ జిల్లాలోనే గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేసేందుకు శాయశక్తులా పోరాడతానని అభినవ్ సర్దార్ తెలుపుతున్నారు..



**వైద్యం..**

ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ప్రధానంగా మారుమూల గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులు రక్తహీనతతో బాధపడుతున్నారని, అదే విధంగా సీజనల్ వ్యాధులతో అకాల మరణాలు సంభవిస్తున్నాయని గుర్తించారు అభినవ్ సర్దార్, మారుమూల పల్లెలకు ఇప్పటికీ రోడ్ కనెక్టివిటీ సరిగ్గా లేకపోవడంతో ప్రసవం కోసం సరైన సమయంలో గర్భిణీలు ఆసుపత్రిలకు చేరలేక గర్భస్రావాలు, మరణాలు సంభవించే దారుణమైన ఘటనలు జిల్లాలో ఇప్పటికీ జరుగుతుండడం ఇప్పటి వరకు ఉన్న ప్రజాప్రతినిధులకు మానని మచ్చ అని.. వీటిని అరికట్టేందుకు ప్రతి గ్రామంలో సరైన సమయంలో వైద్యం అందేలా ఒక హెల్త్ సెంటర్ ను అదే విధంగా రక్తహీనతను పూర్తిగా నిర్మూలించడానికి న్యూట్రిషన్ కేంద్రాలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయిస్తానని అంటున్నారు అభినవ్ సర్దార్.. అదే విధంగా మారుమూల గ్రామాలలో అత్యవసర పరిస్థితుల్లో సేవలను అందించడానికి స్వంతంగా అంబులెన్స్ వాహనాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు అభినవ్ సర్దార్..

**వ్యవసాయం,ఉపాధి..**

ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఎక్కువగా సాగు చేసే పంట పత్తు.. ఆసియాలోనే అత్యంత నాణ్యమైన పత్తిగా అదిలాబాద్ జిల్లాలో పండించే పత్తికి పేరుంది.. ఇక్కడి పత్తి రైతులకు మేలు చేసేలా టెక్స్టైల్ ఇండస్ట్రీను జిల్లాలో ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని, టెక్స్ టైల్స్ ఇండస్ట్రీతో ఇక్కడున్న యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్ద ఎత్తున ఉపాధి దొరుకుతుందని టెక్స్ టైల్స్ ఇండస్ట్రీను ఏర్పాటు చేసేందుకు అవసరమైన కృషి పట్ల తనకు అవగాహన ఉందని తప్పకుండ ఇండస్ట్రీను ఏర్పాటు చేసి తీరుతానని ధీమా వ్యక్తం చేస్తున్నారు అభినవ్ సర్దార్..

ఇక జిల్లాలో రెండో అతి పెద్ద పంట అయినటువంటి సోయా ఆధారిత ఉత్పత్తులపై ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉందని, సోయా ఆధారిత ఉత్పత్తులను తయారు చేసే పరిశ్రమలను జిల్లాలో ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని అంటున్నారు అభినవ్ సర్దార్ అదే విధంగా అదిలాబాద్ జిల్లాలో ఎక్కువగా పండించే టమాట, నిర్మల్ జిల్లాలో ఎక్కువగా పండించే పసుపు ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసి ఇటు రైతులకు, అటు నిరుద్యోగుల సమస్య ఒకే సమయంలో పరిష్కరించేలా కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు అభినవ్ సర్దార్..

**బీజేపీ చూపు అభినవ్ సర్దార్ వైపు...**

కేంద్ర స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో బీజేపీ అధిష్టానం లోని హేమ హేమిలతో అభినవ్ సర్దార్ కు పాత పరిచయాలు ఉండడంతో పాటు అదిలాబాద్ జిల్లాలో నిర్దిష్టమైన విజన్ తో, నిబద్ధతతో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్న అభినవ్ సర్దార్ కే ఎంపీ టికెట్ ఇచ్చేందుకు అధిష్టానం ఆసక్తి కనబరుచుతున్నట్లు తెలుస్తుంది.. నిత్యం హైకమాండ్ పెద్దలు అభినవ్ తో టచ్ లో ఉంటున్నారు.. అదే విధంగా సంఘ్ పరివార్ పెద్దలతో సైతం సత్సంబంధాలు కలిగి ఉన్న అభినవ్ చాప కింద నీరులా తన పని తాను చేసుకుంటూ వెళ్తున్నారు.. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకుంటూ ముందుకు వెళు తున్నారు.. బీజేపి మాత్రమే కాకుండా బీజేపీ అనుబంధ సంస్థలకు చెందిన కార్యకర్తలను సైతం నిత్యం కలుస్తూ అదిలాబాద్ బీజేపిలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుంటున్నారు అభినవ్ సర్దార్.. దీంతో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో అభినవ్ సర్దార్ కే బీజేపీ టికెట్ కేటాయించాలనే డిమాండ్ సైతం రోజు రోజుకు పెరుగుతుంది.. అటు హైకమాండ్ పెద్దలు, ఇటు క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు మద్దతుగా నిలుస్తుండడంతో అభినవ్ సర్దార్ కే బీజేపి టికెట్ దాదాపు ఖయమైందని తెలుస్తుంది.. ఏది ఏమైనా బీజేపీని, అదిలాబాద్ జిల్లాను విడిచేది లేదు.. ఎంపీ టికెట్ కు సంబంధం లేకుండా బీజేపీ పార్టీలో జెండా మోస్తు కష్టపడతానని, ఏది ఏమైనప్పటికీ అదిలాబాద్ జిల్లాను సైతం విడవబోనని అభినవ్ సర్దార్ తెలిపారు.. ఇప్పటి వరకు తాను అనుకున్న ఆశయాలు వేటిని మధ్యంతరంగా విడిచిపెట్టలేదని అదే విధంగా అదిలాబాద్ జిల్లాలో తాను చేయాలనుకున్న సమాజసేవ, అభివృద్ధి ని పూర్తి చేసే వరకు విడిచిపెట్టేది లేదని బల్లగుద్ది చెబుతున్నారు అభినవ్ సర్దార్.. కన్నతల్లి లాంటి అడవికి నిలయమైన అదిలాబాద్ జిల్లానే తనకు ఇకనుండి నివాస ప్రాంతమని.. ఎంపీ టికెట్ వచ్చిన, రాకపోయినా కన్నతల్లి లాంటి బీజేపి పార్టీని, అదిలాబాద్ జిల్లాను విడిచిపెట్టేది లేదని అభినవ్ సర్దార్ భావోద్వేగంతో తెలిపారు..

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం...



అందోలు, అక్షిత ప్రతినిధి :

అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామంలో సోమవారం సిసిరోడ్డు పనులు ప్రారంభించారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో ఎన్ ఆర్ ఈజిఎస్ కింద 10 లక్షల నిధులు మంజూరు కాగా మంత్రి ఆదేశాల మేరకు సోమవారం కాంగెస్ నాయకులు సిసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులు బాగుండాలనే ఉద్దేశంతో మా నాయకుడు దామోదర్ రాజనర్సింహ గారు గ్రామానికి నిధులు మంజూరు చేశారని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల హామీలలో నాలుగు గ్యారంటీలు (మహిళలకు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పదిలక్షల వరకు మెరుగైన ఉచిత వైద్యం, 200ల యూనిట్ల లోపు ఉచిత కరెంటు, 500రూ. వంట గ్యాస్) హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే నెరవేర్చిందని, త్వరలో మిగిలిన రెండు హామీలను కూడా నెరవేరుస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేరి వెంకట్ రెడ్డి, తెనుగు మహిపాల్, మొరబోయిన క్రిష్ణ, మాజీ ఎంపిటిసి తలారి బాలయ్య, అందోల్ మండల యువజన కాంగెస్ అద్యక్షులు ప్రవీణ్, కార్యదర్శి వీరయ్య, నాయకులు వెంకయ్య, జైరాంలు, నర్సింలు, సంగమేశ్వర్, ఈశ్వరయ్య, దత్తు, క్రిష పాల్గొన్నారు.

# డిసిఎంలో అక్రమంగా తరలిస్తున్న 90 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



దామరచర్ల, అక్షిత ప్రతినిధి :

మండలంలోని వాడపల్లి సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద సోమవారం తెల్లవారుజామున ఆంధ్రకు అక్రమంగా డీసీఎంలో తరలిస్తున్న 90 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు. టి ఎస్ 05యూ డి 0066 నెంబర్ గల డీసీఎం వాహనంలో ఇరువురు వ్యక్తులు నల్లగొండ సమీప గ్రామాల నుండి సేకరించిన 90 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని ఆంధ్రప్రదేష్ రాష్ట్రం గుంటూరు జిల్లా పిడుగురాళ్లకు తరలిస్తుండగా పక్క సమాచారంతో సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఇ.రవికుమార్ తెలిపారు.

# ఘనంగా జాతీయ లైన్మెన్ దినోత్సవం

## లైన్మెన్లను సన్మానించిన లయన్స్, మిల్లర్స్



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

విధ్యుత్ రంగం ఒక దేశ ఆర్థిక వ్యవస్థకు జీవనాదారం దేశ అబివృద్ధికి ప్రయాణం కావున ఇట్టి విద్యుత్ రంగంలో శక్తిమాన్ గా నిస్వార్థ సెవలందిస్తున్న విద్యుత్ రంగ లైన్ మెన్ లకు జాతీయ లైన్ మెన్ దినోత్సవంగా మార్చి 4న ప్రకటించగా ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్, రైస్ మిల్లర్స్ అసోషియేషన్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో దుశ్శాలువాలుతో సోమవారం సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు కర్నాటి రమేష్ మిల్లర్స్ అసోసియేషన్ బోగవెల్లి వెంకటరమణ ఉపాధ్యక్షులు గంట సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేయుచున్న లైన్మెన్ లందరికీ జాతీయ లైన్మెన్ల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు కరెంట్ సంస్థలో 24 గంటలు రాత్రనకా పగలనక వారి ప్రాణాలు అడ్డుపెట్టి కరెంటు ఇవ్వడం జరుగుతున్నది వీరికి ఎంత సన్మానాలు చేసినా ఎంత ప్రోత్సాహాలు ఇచ్చిన వీరి సేవలు మరువలేనివి లైన్మెన్ల జాతీయ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ అసోసియేషన్ బిల్డింగ్ లో ఘనంగా సన్మానం చేయటం అదృష్టంగా భావిస్తున్నామని ఇలాంటి కార్యక్రమాలు ముమ్ముందు రోజుల్లో కూడా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు లైన్ ఇన్స్పెక్టర్ మారం శ్రీనివాస్, లైన్మెన్లు సోమాచారి, రామచందర్, శ్రీరాములు, మోతిలాల్, జనార్ధన్, సీతారాములు, నరేందర్రెడ్డి, శ్రీధర్, చాంద్ పాషా, ఆంజనేయులు, వెంకటేశ్వరరావు, ఆవుల కృష్ణ, గాలిబ్, సురేందర్రెడ్డి, వెంకటరత్నం, ముత్యాలు పాల్గొన్నారు,



# వరంగల్ కలెక్టర్ కు భేషరతుగా క్షమాపణ చెప్పాలి

## వరంగల్ తహసీల్దార్ ఎం.డి ఇక్బాల్ డిమాండ్

వరంగల్, అక్షిత బ్యూరో:



వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యపై దేశాయిపేట, చిన్నవడ్డేపల్లి ప్రాంతానికి చెందిన జన్ను నూతన్ బాబు ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్లో చేసిన ఫిర్యాదును తక్షణమే వెనక్కి తీసుకొని, భేషరతుగా క్షమాపణ చెప్పాలని వరంగల్ తహసీల్దార్ జన్ను నూతన్ బాబును డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 302లో నెలకొన్న సమస్య పూర్తిగా సివిల్ అంశం అని, ఏదైనా తనకు ఇబ్బంది ఉంటే కోర్టులో తేల్చుకోలని సూచించారు. ఏ సంబంధం లేని జిల్లా కలెక్టర్ పై తప్పుడు ఫిర్యాదు చేయడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. నూతన్ బాబుకు రెవిన్యూ పరంగా ఏమైనా సందేహాలు, సమస్యలు ఉంటే వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో తనను కలిసి ఫిర్యాదు చేయొచ్చని పేర్కొన్నారు. తక్షణమే కలెక్టర్ పై చేసిన ఫిర్యాదును వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని వరంగల్ తహసీల్దార్ ఎం.డి ఇక్బాల్ డిమాండ్ చేశారు.

# దరఖాస్తుల ఆహ్వానం

నల్గొండ, అక్షిత ప్రతినిధి :

వచ్చే విద్యాసంవత్సరం "2024-2025లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట, రామంతపూర్ లలో ముగ్గురు ఎస్సీ విద్యార్థులకు ఒకటో తరగతిలో ప్రవేశం కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తెలిపారు. దరఖాస్తులు నల్గొండలోని ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయంలో ఉచితంగా లభిస్తాయని, పూర్తి చేసిన దరఖాస్తులు మార్చి 12వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు అందజేయాలని పేర్కొన్నారు. లాటరీ పద్ధతిలో ఎంపిక ఉంటుందని తెలిపారు. విద్యార్థులు 2017 జూన్ 1 నుంచి 2018 మే 31వ తేదీ లోపు జన్మించి ఉండాలని సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా ఎస్సీ అభివృద్ధి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# ఫిర్యాదు తప్పుడుగా వైరల్ చేయడం సబబు కాదు ఇంటేజార్గంజ్ ఇన్స్పెక్టర్

వరంగల్, అక్షిత బ్యూరో:



జన్ను నూతన్ బాబు అనే వ్యక్తి ప్రభుత్వ ప్రభుత్వానికి చెందిన భూమి ఆక్రమణకు గురి అవుతుంది అట్టి అక్రమనదారుల పైన చర్య తీసుకోవాలని స్టేషన్ లో దరఖాస్తు ఇచ్చినాడని కానీ అట్టి దరకాస్తును వరంగల్ కలెక్టర్ ఇతర ఉన్నత అధికారులపై ఇచ్చినట్లుగా సోషల్ మీడియాలో తప్పుగా ప్రచారం జరుగుతుందనీ అటువంటి వార్తల్లో వాస్తవం లేదన్నారు.

# మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## కిసాన్ సమృద్ధి యోజన, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



అక్షిత న్యూస్ రాయపర్తి

మన జీవితంలో స్త్రీ ఒక అమ్మగా, అక్కగా, చెల్లిగా, భార్యగా అన్నివిధాల మనలని ముందుకు నడిపిస్తుంది. కాని కొందరు ఆడపిల్ల అని తెలియగానే గర్భంలోనే తుంచేస్తున్నారని ఇంటిని సక్రమంగా తీర్చిదిద్దడంతో పాటు, సమాజాన్ని ఆర్థికంగా, సాంస్కృతికంగా బలపరచడంలో మహిళల పాత్ర అత్యంత కీలకమైనది. మహిళల మేథోపరమైన భాగస్వామ్యం లేనిదే ఏదేశమూ, ఏజాతీ ముందడుగు వేయలేదని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య భవనంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ప్రత్యేక అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేక్ కట్ చేసి మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విజయం సాధించిన ప్రతి మగవాడు వెనకాల ఒక స్త్రీ ఉంటుందనే నానుడి ఉన్నది కానీ ప్రస్తుత సమాజంలో విజయం సాధించిన ప్రతి స్త్రీ వెనకాల పురుషులు ఉంటున్నారని స్త్రీలందరికి ప్రోత్సాహం తోడ్పాటు లభిస్తుందని ఆమె అన్నారు. అన్ని రంగాలలో రాణించడంతోపాటు కుటుంబ పిల్లల బాధ్యతను కూడా మహిళలు సమర్థవంతంగా నిర్వహించాలని పిల్లలకు కూడా ఇది నేర్పించాలని ఆమె సందర్భంగా మహిళలకు సూచించారు. అనంతరం పది గ్రామ సంఘాలలోని రెండు వందల తోభై తొమ్మిది మంది లబ్దిదారులకు ఒక కోటి నలభై తొమ్మిది లక్షల నలభై ఆరు వేల రూపాయలు, మరియు యాభై నాలుగు కోట్ల రూపాయల బ్యాంక్ లింకేజ్ ఋణాలను మహిళా సంఘాల సంఘాల లబ్దిదారులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీమతి రేణుకా దేవి , ఎంపీపీ అనిమిరెడ్డి గారు, డిపిఎంలు అనిత, భవాని, ఎంపీడీవో కిషన్, ఎమ్మార్వో శ్రీనివాస్, ఏపిఎం కిరణ్ కుమార్, డి ఎం జి సంపత్, సీసీలు, సిబ్బంది, మండల సమాఖ్య పాలకవర్గం అమరావతి, మమత, అబేద, సుజాత, నిర్మల, ఎమ్మెస్ సిబ్బంది, వివోఏలు, అధ్యక్షులు లబ్ధిదారులు మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిన ప్యాక్స్ చైర్మన్



అక్షిత న్యూస్ రాయపర్తి (దేవరుప్పుల)

దేవురుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి మండలం తొర్రురు(వై) గ్రామ చెందిన పిఏసీఎస్ చైర్మన్ మైసి రెడ్డి, వైస్ చైర్మన్ రాందాస్, డైరెక్టర్లు దామర అంజయ్య, పులి ప్రభాకర్ గౌడ్, ముస్కు కేశవ రెడ్డి, ఏనుగు అంజి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సి రెడ్డి సమక్షంలో సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొత్తగా చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం, కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు, అందరూ కలిసికట్టుగా పని చెయ్యండి, పార్టీ బలోపేతానికి కృషి చెయ్యండి అని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతు సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎదురులేని శక్తిగా ఆవిర్భవించింది అని రాజకీయ లబ్ధికోసమే ప్రతిపక్ష పార్టీలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయి మండిపడ్డారు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష పార్టీలకు ధీటుగా సమాధానం ఇవ్వండి అండగా మేము ఉంటాము అని అన్నారు పార్టీ పటిష్ఠత కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుంది అధైర్యపడొద్దు అండగా నేను ఉంటా తెలంగాణ రాష్ట్రం మరియు పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదు అని ఆమె అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఎదురులేని పార్టీగా కాంగ్రెస్ ఆవిర్భవించింది, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రధాన ఎజెండాగా సిఎం రేవంత్ రెడ్డి ముందుకువెళ్తున్నారు. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే కమిటీల నియామకం జరుగుతుందన్నారు. పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియాలో ప్రతిపక్షాల అసత్యప్రచారాలను తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు కుమారస్వామి, సీనియర్ నాయకులు బొబ్బాల రమణారెడ్డి, ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ సర్పంచ్ పుల్లయ్య, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీ లో భాగంగా 9 గ్రామాలలో గ్రామసభలు

నంగునూరు, అక్షిత ప్రతినిధి:

మండలంలో ఉపాధి హామీ పథకం లో భాగంగా ఒక సంవత్సరం సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లో చేసిన పని ప్రదేశాలను పరిశీలిస్తూ కూలీల సమస్యలను తెలుసుకుంటూ గ్రామాలలో ఇప్పటికే ఇంటింటికి తిరుగుతున్న విషయం తెలిసిందే, బుధవారం ఘనాపూర్, దర్గాపల్లి, గట్ల మల్యాల, కొనయిపల్లి ,మగ్గంపూర్ పాలమాకుల, రాజగోపాల్పేట, తిమ్మాయిపల్లి, వెంకటాపూర్ గ్రామాలలో గ్రామ సభలో నిర్వహిస్తున్నారు ఉపాధి కూలీలకు ఏమైనా సమస్యలు ఉన్న గ్రామసభలో పాల్గొని వారి సమస్యలు పరిష్కరించు కోవచ్చు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

అక్షిత న్యూస్ రాయపర్తి (దేవరుప్పుల)





సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరై ముప్పై మూడు మంది లబ్దిదారులకు చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రానున్న కాలంలో పేదల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలు తప్పక అమలు చేస్తారని గత పాలకుల నిర్లక్ష్యపు పాలన వల్ల రాష్ట్ర ఖజానాకు భారీగా దెబ్బ తినటంతో తులం బంగారం అందించలేక పోతున్నామని వారి దోపిడీని ఎండగట్టి పారదర్శక పాలన అందిస్తామన్నారు. రాష్ట్రంపై బీఆర్ఎస్ మోయలేని భారాన్ని వేసి ప్రజల భవిష్యత్ ను ప్రశ్నార్థకం చేసిందన్నారు. త్వరలోనే కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటుగా తులం బంగారం సైతం అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో నిరుపేదలు లబ్ధి పొందుతున్నారని, మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ డిగ్రీ విద్యార్థులకు నూతన పరిజ్ఞానం.


గరిడేపల్లి అక్షిత న్యూస్.



బి యస్సి వ్యవసాయం డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం ద్వారా వృత్తి నైపుణ్యత పొందిన విద్యార్థిని విద్యార్థులు నూతన వ్యవసాయ పరిజ్ఞానాన్ని పొందగలిగారని ఈ విజ్ఞానాన్ని రైతులకు అందించడానికి కృషి చేయాలని కే.వి.కే ఇంఛార్జి సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డి. నరేష్ అన్నారు. గురువారం నాడు కేవీకే గడ్డిపల్లిలో లయోలా అకాడమీ సికింద్రాబాద్ కు చెందిన బి యస్సి వ్యవసాయ డిగ్రీ విద్యార్థుల గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం ముగింపు సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ పలు అంశాలపై సూచనలు చేశారు. కేవీకే శాస్త్రవేత్తల పర్యవేక్షణ లో విద్యార్థులు వివిధ గ్రామాలలో ఉంటూ వ్యవసాయ స్థితి గతులను అధ్యయనం చేస్తూ ఆతిద్య రైతు క్షేత్రాలను సందర్శిస్తూ కేవీకే లో నూతన సాంకేతిక పరిజ్ఞానం ను పంటల సాగులో మెలకువలను బోదిస్తూ విద్యార్థులకు కృషి అనుభవాన్ని కలుగ జేస్తున్నామని తెలియజేసారు. 3 నెలల పాటు విద్యార్థులు గ్రామంలలోనే ఉంటూ గ్రామీణ స్థితి గతులు వనరులు రైతులు పంటల సాగులో ఆచరిస్తున్న పద్ధతులు నూతన సాగు విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం మొదలగు అంశాలు అధ్యయనం చేసి సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై ప్రదర్శనలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహనా కలిపించారని తెలియజేసారు. కేవీకే శాస్త్రవేత్తల సూచనల సలహాల ద్వారా గ్రామీణా కృషి అనుభవం పొందడం మరియు ప్రాక్టికల్ గా పంటల సాగు గురించి ఎంతో నేర్చుకొన్నామని ఇది ఎంతగానో ఉపయోగపడిందని రావే విద్యార్థులు లలిత, నేహా, శీతల్, అఖిల్, రాజ్పుత్, పవన్ వారి యొక్క అనుభవాలను తెలియజేసారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com

సినిమా
CINEMA



## సంక్రాంతికి వస్తున్నాం



వెంకటేశ్‌ది భిన్నమైన ఇమేజ్. ఆయనకు దురాభిమానులంటూ ఉండరు. మిగతా హీరోల ఫ్యాన్స్ కూడా వెంకటేశ్ ఫ్యాన్సే. ఆయన్ను అభిమానించని వాళ్లు తెలుగునేలపై ఉండరంటే అతిశయోక్తి కాదు. జయాపజయాలకు అతీతమైన స్టార్‌డమ్ వెంకీది. రీసెంట్‌గా 'సైంధవ్'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన వెంకీ.. తరువాతి ప్రయత్నంగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో కామెడీ ఎంటర్‌టైనర్ చేయనున్నారని విశ్వసనీయ సమాచారం. దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తారట. త్వరలో షూటింగ్ మొదలుపెట్టి, సంక్రాంతికి విడుదల చేయాలనే టార్గెట్‌తోల ముందుకెళ్తున్నారట దిల్‌రాజు.



## చిన్ననాటి కల నెరవేరింది

జపాన్ టోక్యోలో రష్మిక సందడి చేస్తున్నారు. అభిమానులతో ఆమె ఇంటరాక్టవుతూ సరదాసరదాగా గడుపుతున్నారు. అక్కడి నుంచి బాలీవుడ్ మీడియాతో ఆమె చిట్‌చాట్ నిర్వహించారు. 'జపాన్ వెళ్లడం నా చిన్ననాటి కల. ఇన్నాళ్లకు అది నెరవేరింది. ఇక్కడి ఆహారం, వాతావరణం స్వచ్ఛంగా ఉన్నాయి. క్రంచీరోల్ అనిమీ అవార్డ్స్‌లో నేనూ భాగం అవ్వడం గర్వంగా ఉంది. ఇక్కడివారి ప్రవర్తన, వారి మర్యాద నన్ను కట్టిపడేశాయి' అంటూ ఆనందం వ్యక్తం చేసింది రష్మిక. ఇంకా చెబుతూ ' 'పుష్ప' సినిమాకు ఇక్కడ అభిమానులున్నారు. అందుకే.. 'పుష్ప2'ను జపాన్‌లో కూడా విడుదల చేస్తే బావుంటుందనే ఆలోచనలో మా టీమ్ ఉంది. ఆగస్ట్ 15న 'పుష్ప2' విడుదల కానున్న విషయం తెలిసిందే. అదే డేట్‌కే ఇక్కడ కూడా విడుదల కావొచ్చు.' అంటూ క్రేజీ అప్‌డేట్ ఇచ్చేసింది రష్మిక.

## బాలీవుడ్ జేజమ్మ?



అందం.. అంతులేని ఆత్మాభిమానం.. వెరసి దీపిక పదుకోన్. గ్లామర్ పాత్రలే కాక, రాజసంతో కూడిన పాత్రలకు కూడా ఆమె కేరాఫ్ అడ్రస్ అవ్వడానికి కారణం అదే. పద్మావత్, బాజీరావ్ మస్తానీ చిత్రాలే అందుకు నిదర్శనాలు. త్వరలో మరో పవర్‌ఫుల్ పాత్రలో దీపిక కనపడనున్నారు. అది కూడా సాదాసీదా పాత్ర కాదు. తెలుగులో సంచలనాలు సృష్టించిన సినిమాకు చెందిన పాత్ర. ఆ సినిమా ఏంటో.. ఆ పాత్ర ఏంటో తెలుసుకోవాలనుందా!?.. ఆ సినిమా పేరు 'అరుంధతి'. ఆ పాత్ర పేరు 'జేజమ్మ'. అవును.. త్వరలో దీపిక పదుకోన్ జేజమ్మగా బాలీవుడ్ తెరపై మెరవనున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ వర్క్ కూడా నిశ్శబ్దంగా జరిగిపోతున్నదని ఫిల్మ్‌నగర్ టాక్.

## కోరికే లక్ష్యం వైపు నడిపిస్తుంది



గాడ్‌ఫాదర్ లేకుండా స్వయంకృషితో ఎదిగిన నటుడు విజయ్ సేతుపతి. 'జూనియర్ ఆర్టిస్టుగా వచ్చాను. సింగిల్ డైలాగ్ కేరక్టర్లు కూడా చేశాను. ఇప్పుడు హీరోగా చేస్తున్నాను. ఏం చేసినా.. ఎంత ఎదిగినా.. చివరి లక్ష్యం మాత్రం ఒక్కటే. నటుడిగా కొన్నేళ్లపాటు నన్ను ప్రేక్షకులు గుర్తుంచుకోవాలి.' అంటారాయన.

# మాటిస్తే మడమ తిప్పని మంత్రి దామోదర..

వట్‌పల్లికి 30 పడకల ప్రభుత్వాసుపత్రి మంజూరు...

వాగ్దానానికి రెండు నెలల్లోనే కార్యరూపం ఇచ్చిన మంత్రి

రూ.11.20 కోట్ల నిధులతో వెలువడిన ఉత్తర్వులు..

ఈనెల 9న ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్న మంత్రి

హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు...





**అందోలు, అక్షిత ప్రతినిధి :**

అభివద్ధి అంటే అతడే..తరాలు మారిన చెరగని అభివద్ధి ముద్ర.. ఓ విజన్ ఉన్న నాయకుడు.. సైనికుడు.. అతడు అంటే ఓ నమ్మకం.. విశ్వాసం ఉన్న నాయకుడు దామోదర రాజనర్సింహా అని అనడంలో అందోలు నియోజకవర్గ ప్రజల్లో సందేహం లేదు..తాను ఏ శాఖ మంత్రి పదవి చేపట్టిన నియోజకవర్గంలో ఆ శాఖ సంబందించి గుర్తుండిపోయేలా అభివద్ధి పని చేపట్టడం అతని నైజం. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దామోదర రాజనర్సింహా వట్‌పల్లికి ప్రభుత్వాసుపత్రి తీసుకువస్తానని ఇచ్చిన మాటను రెండు నెలల్లోనే నెరవేర్చి మాట నిలుపుకున్నాడు. వట్‌పల్లి కేంద్రంలో 30 పడకల ప్రభుత్వాసుపత్రిని మంజూరు చేయించడం ద్వారా సోమవారం ప్రభుత్వాసుపత్రి మంజూరుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. ఆసుపత్రి నిర్మాణానికి సంబందించి రూ.11.20 కోట్ల నిధులను కేటాయించింది.

**కళ సకారమవుతున్న వేళ...**

వట్‌పల్లి నూతన మండలం ఏర్పటు సమయంలో మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ అసుపత్రి వంటి ఇతరత్రా సదుపాయాలను కల్పించకుండానే గత ప్రభుత్వం నూతన మండాలాన్ని ఏర్పాటుచేసి వదిలేసింది. దీంతో కనీస సౌకర్యాలు లేక మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వ ఉచిత వైద్యం అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ వైద్యులను ఆశ్రయించాల్సి వచ్చేది. అత్యవసర సమయాల్లో జోగిపేట, సంగారెడ్డి సుదూర ప్రాంతాలకు వెళ్లవలసి వచ్చేది. ఈ విషయంపై అనేక సార్లు స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలియజేసినా ఫలితం లేకుండా పోయింది. ఏడేళ్లుగా వైద్య ఇబ్బందులు ఎదుర్కొన్న తరుణంలో ఎట్టకేలకు దామోదర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వట్పల్లిలో 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయడంపై మండల ప్రజలకు ప్రభుత్వ వైద్యం కళ సకారమవబోతోంది.

**-హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు...**

వట్ పల్లి మండల వాసులకు ఉచిత వైద్యం అందని ద్రాక్షగా మారడంతో పాటు అత్యవసర సమయాల్లో కనీసం అంబులెన్స్ వాహనం కూడా అందుబాటులో లేకపోవడం వంటి సమయాల్లో వట్ పల్లిలో 30 పడకల ఆసుపత్రి మంజూరు కావడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వట్పల్లిలో ఆసుపత్రి ద్వారా ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**-నియోజకవర్గంపై తనదైన ముద్ర...**

దామోదర రాజనిర్సంహా ఎమ్మెల్యేగా గెలుపొందిన అన్ని సందర్భాల్లో పార్టీ అధికారంలోకి రావడం దామోదరకు మంత్రి పదవి వరించడం జరిగింది. దీంతో దామోదర్ ఏ శాఖ పదవి చేపట్టిన ఆ శాఖకు సంబందించి చిర స్థాయిలో నిలిచేలా అభివృద్ధి పనులు చేపడుతూ వస్తున్నాడు. విద్యాశాఖ మంత్రిగా సుల్తాన్పూర్ జెఎన్టీయూ, జోగిపేటలో మహిళ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలు, కేజీబీవిలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ పాఠశాలల వంటివి ఏర్పాటు చేశారు. మార్కెటింగ్ శాఖ మంత్రిగా వట్పల్లి. రాయికోడ్లలో మార్కెట్యార్డుల నిర్మాణ వంటి అనేక అభివృద్ధి పనులుచేపట్టి అభివృద్ధి ప్రదాతగా పేరు గడించాడు. ప్రస్తుతం వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా అందోలు మున్సిపాలిటీ పరిధిలోని నర్సింగ్ కళాశాల, 150 పడకల మల్టీసూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. జోగిపేటను వ్యాపారంలో మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు అజమర్రి, జోగిపేటకు మంజీర నదిపై వంతెనను నిర్మించి రోడ్డు సౌకర్యం కల్పించే పనులకు మంత్రి త్వరలో శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించనున్నాడు.

# యువతకు స్ఫూర్తి...భరోసా

విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మాణాని అంతా సహకరించాలి..

బలిదానాలు చేసుకున్న వారి ఆకాంక్షలు నెరవేర్చుతున్నాం...

119 నియోజకవర్గాల్లో మోడల్ గురుకులాల ఏర్పాటుకు యోచన

గత ప్రభుత్వం పేదలు బర్రెలు, గొర్రెలు కాసుకోవాలనుకుంటే మేం ఉద్యోగాలు ఇస్తున్నాం..

5,192 ఉద్యోగ నియామక పత్రాల అందజేతలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఉద్యోగ నియామక పత్రాలు అందించే కార్యక్రమం ప్రచారం కోసం కాదని, లక్షలాది మంది నిరుద్యోగులకు విశ్వాసం, నమ్మకం కల్పించడానికి చేపడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం నిరుద్యోగ యవతకు స్ఫూర్తిని ఇచ్చేందుకు, ఆత్మహత్యలు చేసుకుంటున్న నిరుద్యోగ యువకులకు ఒక భరోసా ఇచ్చేందుకు చేపడుతున్నామని ఆయన పునరుద్ఘాటించారు. మా ప్రభుత్వం వచ్చింది.. మాకు ఉద్యోగాలు వస్తాయనే నమ్మకం నిరుద్యోగులకు కల్పించడానికి నియామక పత్రాలు అందజేసే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. నూతనంగా నియమితులైన 543 డిగ్రీ కాలేజీ లెక్చరర్లు, 1,463 జూనియర్ కళాశాలల లెక్చరర్లు, 2,632 టీజీటీ ఉపాధ్యాయులు, 479 మంది కానిస్టేబుల్స్, 75 మంది వైద్య సిబ్బందికి హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎల్‌బీ స్టేడియం చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని, ఇదే ఎల్బీ స్టేడియంలో 2004లో నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి రైతులకు ఉచిత కరెంటు, రైతులపై ఉన్న అక్రమ కేసులు, విద్యుత్ బకాయిలు రద్దు చేస్తూ మొదటి సంతకం చేసి మన ప్రాంతంలో రైతును రాజును చేసేందుకు పునాది వేసిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. 2023, డిసెంబరు 7 తేదీన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సమక్షంలో మరోసారి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిందని, అభయహస్తం పేరిట ఆరు గ్యారెంటీల అమలుకు తాను సంతకం చేశానని ముఖ్యమంత్రి తెలిపారు. మూడు నెలల కాలంలోనే ఈ స్టేడియంలోనే 30 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే సంతకాలు పెట్టామన్నారు. తెలంగాణ ఉద్యమంలో యువత ముందుండి పోరాడిందని, కొందరు ఆత్మబలిదానాలు చేసుకొని అమరులై తెలంగాణ సాధించారని, తమ ఆత్మ బలిదానాలతో తమ భవిష్యత్ తరాలకు ఉద్యోగాలు వస్తాయని అమరులు నమ్మారని ముఖ్యమంత్రి అన్నారు. ఆ బలిదానాలతో సాధించిన తెలంగాణలో నాటి ప్రభుత్వం అమరుల స్ఫూర్తికి అనుగుణంగా పని చేయాల్సింది పోయి, వాళ్ల లాభార్జన, వారి ధనదాహం తీర్చుకోవడానికే పని చేశారని విమర్శించారు. ఫాంహౌస్ మత్తులో ఉండిన గత పాలకులు లక్షలాది యువకుల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో తల్లిదండ్రులు రూపాయి రూపాయి కూడబెట్టి, ఉపాధిహామీ పనులకు వెళ్లి తమ బిడ్డలను అశోక్ నగర్‌లోనో, దిల్‌సుఖ్ నగర్‌లోనో కోచింగ్ సెంటర్లకు పంపితే గత ప్రభుత్వ హయాంలో ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందో తెలియదని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో దొరికేవని, ప్రశ్నాపత్రాల దిద్దడం సరిగా ఉండేది కాదన్నారు. దీంతో విసిగిపోయిన నిరుద్యోగ యువత ముందుకు వచ్చి తండ్రి, కొడుకు, అల్లుడు, కుమార్తెల ఉద్యోగాలు ఊడగొట్టడంతోనే తాము అధికారంలోకి వచ్చామని, తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల మేరకు నియామకాలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

**నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నా....**

విద్యపై పెట్టే ఖర్చు ఖర్చు కాదని, భవిష్యత్ తరాల నిర్మాణానికి ఉపయోగపడే ఇంధనమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుత నియమితులైన ఉపాధ్యాయులు తెలంగాణకు అఖిల భారత స్థాయి అధికారులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ ఎస్‌లను, డాక్టర్లు, ఇంజినీర్లను తయారు చేసే బాధ్యతను చేపట్టబోతున్నారని, సర్పంచులు మొదలు ప్రధానమంత్రి వరకు తయారు చేసే బాధ్యత వారిపైనే ఉందన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నానని, ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యానంటే నాడు ప్రభుత్వ పాఠశాలలో అందించిన విద్యనే కారణమన్నారు. తాను గుంటూరులోనో, గుడివాడలోనో చదువుకోలేదని, గుంటూరులోనో, గుంటూరు మరెక్కడో చదువుకున్న కొందరు తనకు ఇంగ్లిష్ రాదని అవహేళన చేస్తున్నారని ఆయన విమర్శించారు. చైనా, జపాన్, జర్మనీలో వారికి ఇంగ్లిష్ రాదని, కానీ ప్రపంచంతోనే పోటీపడే అభివృద్ధి, ఉత్పత్తులను ఆయా దేశాలు అందిస్తున్నాయని గుర్తు చేశారు. ఇంగ్లిష్ అనేది ఓ భాష, ప్రపంచంలో ఉద్యోగం, ఉపాధి కల్పనకు ఉపయోగపడుతుందని, తమ రోజుల్లో నాడు ఉన్న అవకాశాలను పట్టి అక్కడ నేర్పిన చదువులు నేర్చుకున్నామన్నారు. నేడు ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు వచ్చే ఇంగ్లిషును ఉపాధ్యాయులు నేర్పాలని, మీ దగ్గర చదువుకునే పిల్లలకు ఇంగ్లిష్ రాదని అవహేళన చేసే పరిస్థితి రావద్దని ఆయన సూచించారు. పిల్లలకు మంచి భాషను, భావాన్ని దేశభక్తిని నేర్పాలని, వారే వారే రేపటి పాలకులు అవుతారన్నారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు ఇచ్చామని గత పాలకులు చెబుతున్నారని, వాటిలో ఎక్కడైనా మౌలిక వసతులు కల్పించారా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అందుకే మోడల్ గురుకుల పాఠశాల తీసుకురావాలని కొడంగల్ నియోజకవర్గంలో రూ.25 ఎకరాల్లో రూ.150 కోట్లతో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాన్ని ఏర్పాటు చేస్తున్నామని, 119 శాసనసభ నియోజకవర్గాల్లో అవకాశం ఉన్న చోట ఈ నమూనా క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని ఆయన తెలిపారు. పేద విద్యార్థులందరికి విద్యను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. ప్రతి కిలోమీటర్‌కు సింగిల్ టీచర్ పాఠశాల, ప్రతి మూడు కిలోమీటర్లకు ప్రాథమిక పాఠశాల, ప్రతి అయిదు కిలోమీటర్లకు ప్రాథమికొన్నత పాఠశాల, ప్రతి పది కిలోమీటర్లకు ఒక హైస్కూల్, ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ, ప్రతి నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల, ప్రతి రెవెన్యూ డివిజన్‌లో ఇంజినీరింగ్ కళాశాల, ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల ఉండాలనే విద్యా విధానం ప్రకారం 2004 నుంచి 2014 వరకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేసిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. గత పదేళ్లలో గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ మాత్రమే వేసిందని, 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు డీఎస్సీలు వేసి లక్ష ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి పేద పిల్లలకు విద్యను అందించిందని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వం రేషనలైజేషన్ పేరిట 6 వేల పాఠశాలలను మూతవేసి దళితులు, గిరిజనులు, వెనుకబడి న ప్రాంతాల్లోని పిల్లలకు విద్యను దూరం చేసి బర్రెలు కాసుకునే వారు బర్రెలు కాసుకోవాలె, గొర్రెలు పెంచుకునే వారు గొర్రెలు కాసుకోవాలె, చేపలు పట్టుకునే వారు చేపలు పట్టుకోవాలె అనే పథకాలు తీసుకొచ్చిందని ముఖ్యమంత్రి మండిపడ్డారు. మన తాతలు, తండ్రులు గొర్రెలు కాస్తే, బర్రెలు కాస్తే, చెప్పులు కుడితే మన పిల్లలు అవే పనులు చేయాలా అని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో వారు భాగస్వాములు కావద్దా..? వారు గొర్రెలు, బర్రెలు కాసుకోవాలా అని ప్రశ్నించారు. గత ముఖ్యమంత్రి మనవడు పెంచుకున్న కుక్క చనిపోతే వెటర్నరీ డాక్టర్‌పై కేసు పెట్టి లోపల వేశారని, మరి ఉద్యోగాలు రాక వందలాది మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే వారిని (నాటి పాలకులను) ఉరి వేయాలా వద్దా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. వారి పెంపుడు కుక్కకున్న విలువ పేదల ప్రాణాలకు లేదా అన్నారు. ఫ్యూడల్ విధానం మారాలి...



తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామన్నారు. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామని, మెగా డీఎస్సీ ద్వారా 11,604 ఉపాధ్యాయ భర్తీలు చేపట్టబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

**ఆలోచన చేయండి.. ఆశీర్వదించండి..**

రకరకాల వారు రకరకాల మాటాలు చెబుతున్నారని, అంతా ఆలోచన చేయాలని, ఈ ప్రభుత్వం మీకోసం ప్రయత్నం చేస్తుందా లేదా..? ఈ ప్రభుత్వం పేదల ఆలోచనలు పంచుకుంటుందా..? లేదా.? ప్రజలను కలుస్తుందా ? లేదా..? ప్రజల వద్దకే పరిపాలను తెచ్చామా ? లేదా..? గడీల్లో బందీ అయిన ప్రభుత్వాన్ని గడీలు బద్దలు కొట్టి గ్రామాల్లోకి తెచ్చామా..? లేదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మూడు నెలలను పరిపాలనను అంచనా చేసి భవిష్యత్‌లో తీర్పు ఇవ్వాలని, రేపు జరగబోయే ఏ ఎన్నికలైనా, తమ పరిపాలన మీద, తమ నిర్ణయాల మీద, తాము చేస్తున్న నియామకాల మీదనే తీర్పు ఇవ్వాలని ఆయన కోరారు. అంతా



పేదవాడికి విద్య చేరాలి.. విద్య ఒక్కటే మన జీవితాల్లో వెలుగు నింపుతుందని, చదువుతోనే మనం ఏ స్థాయికైనా ఎదగవచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రేవంతన్న అంటే వెంటనే పలుకుతున్నానని, ప్రజలు ఇచ్చిన అవకాశంతో ఇక్కడ ఉండి మాట్లాడుతున్నానని, ఇది తన తాతలు ఇచ్చిన ఆస్తి కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో మంత్రులు ఒక్కనాడైనా కలిసేవారా..? ఎప్పుడైనా మీరు ముఖ్యమంత్రిని చూశారా..? కలిశారా అని ఆయన ప్రశ్నించారు.

**లక్షలాది మందికి విశ్వాసం కల్పించేందుకే....**

ఉపాధ్యాయ వృత్తిని ఎన్నుకోవడం అంటే సామాజిక బాధ్యతను తీసుకోవడమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ కోసం బలిదానాలు చేసుకున్న వారి ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. ఈ ఉద్యోగ నియామక పత్రాలు ఎటువంటి పొరపాట్లు లేకుండా అందేందుకు అధికారులు అహర్నిశలు కృషి చేశారని ముఖ్యమంత్రి కొనియాడారు. కొత్తగా ఉద్యోగ నియామక పత్రాలు పొందే కుటుంబాల్లోని ఆనందం రాష్ట్రంలోని నాలుగు కోట్ల మంది ప్రజలు భాగస్వాములు అయ్యేలా ఎల్‌బీ స్టేడియంలో ఈ కార్యక్రమం చేపట్టామని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమం నిరుద్యోగ యవతకు స్ఫూర్తి కావాలని, ఆత్మహత్యలు చేసుకుంటున్న నిరుద్యోగ యువకులకు ఒక భరోసా ఇవ్వాలని, మా ప్రభుత్వం వచ్చింది.. మాకు ఉద్యోగాలు వస్తాయనే నమ్మకం నిరుద్యోగులకు కల్పించడానికి నియామక పత్రాలు అందజేసే కార్యక్రమం చేపడుతున్నామని ముఖ్యమంత్రి ఆలోచన చేయాలని, ఇక్కడ విన్నది గ్రామాలకు వెళ్లి చర్చించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం, తన మంత్రివర్గ సహచరులు పేదలకు అండగా నిలబడాలనే ఆలోచనతో పని చేస్తున్నారని, ఇంకా చేయాలనే తపన తమకు ఉందని, అందరి ప్రోత్సాహం, పెద్దల ఆశీర్వాదం, యువ మిత్రుల సహకారం తమకు ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. రాబోయే 35 ఏళ్లలో ఈ దేశ సంపదను తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని, ఒక మంచి సంపదను సృష్టించాలని కోరారు. ఇవాళ యువత చాలాచోట్ల డ్రగ్స్, గంజాయి, వ్యసనాల వైపు పోతోందని, విలువలతో కూడిన జీవితాన్ని ఎలా సాగించాలో విద్యాబుద్ధులతో పాటు సామాజిక బాధ్యతను ఉపాధ్యాయులే నేర్పాలని ముఖ్యమంత్రి సూచించారు. డ్రగ్స్ అనే మాట వినపడవద్దని, తెలంగాణ తులసీవనంలో గంజాయి మొక్కలు ఉండవద్దని వాటిని కూకటి వేళ్లతో పీకివేయాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చామని ముఖ్యమంత్రి అన్నారు. వ్యసనాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై పిల్లలకు ఉపాధ్యాయులు నేర్పించాలని ముఖ్యమంత్రి అన్నారు. 6,546 ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలనుకున్నామని, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో కొన్ని నియామక పత్రాలు ఆగాయని, ఈ రోజు 5,192 ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మిగతా వారికి కోడ్ పూర్తికాగానే వారి ఇళ్లకు నియామక పత్రాలు పంపుతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మాణంలో అందరి సహకారం ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

పార్లమెంటు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలుపు ఖాయం



వార్త 6లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం, 5 మార్చి 2024
పేజీలు : 8

# మిర్యాలగూడ మునిసిపల్ పాలక వర్గం

## గడువులోపు వైస్ చైర్మన్ ఎన్నిక జరిగేనా ?



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మునిసిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వరరావు విష్ణు మృతితో ఏర్పడ్డ ఖాళీని భర్తీ చేయడంలో అటు అధికార పక్షం కాంగ్రెస్ గాని నేడు విపక్షమైన బిఆర్ఎస్ నేతలు శ్రద్ధ వహించడం లేదు. విష్ణు డిసెంబర్ 26, 2023న మరణించగా 69 రోజులైనా వైస్ చైర్మన్ గా ఎవరినైనా ఎన్నుకుందామనే ఆలోచన ఎవరు చేయడం లేదని తెలిసింది. కాంగ్రెస్ పార్టీ నేతలు పలు మున్సిపాలిటీలలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులపై అవిశ్వాసం ప్రవేశ పెట్టి, కాంగ్రెస్ కైవసం చేసుకుంటుండగా మిర్యాలగూడలో ఖాళీగా ఉన్న వైస్ చైర్మన్ ఎన్నికకు ఆసక్తి కనబర్చడం లేదు. ఒక సంవత్సరం కూడ లేని పదవి కాలానికి ఎన్నుకుంటే ఎవరికీ కంటూ అవుతామేమోనని అధికార పక్షం ఉన్నట్టు తెలుస్తుంది. కాంగ్రెస్ నుండి పార్టీ మారడానికి సిద్ధంగా కౌన్సిలర్లు ఉన్న తరుణంలో అటు బిఆర్ఎస్ వైస్ చైర్మన్ ఎన్నిక ద్వారా ఓడిపోతామనే భయంతో ఎన్నిక చేయడానికి బిఆర్ఎస్ సాహసించడం లెదనట్టు తెలిసింది. 48 వార్డు సభ్యుల్లో కాంగ్రెస్ కు మద్దతుగా ఉన్న స్వతంత్ర కౌన్సిలర్ కె. విజయ్ కుమార్ మరణం, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన పదో వార్డు కౌన్సిలర్ అయిన బత్తుల లక్ష్మారెడ్డి రాజీనామాతో సంఖ్య 16కు చేరింది. మళ్లీ ఒక బిఆర్ఎస్ కౌన్సిలర్ జావేద్, సీపీయం కౌన్సిలర్ ఘని చేరడం, ఎమ్మెల్యేతో కలిపి కాంగ్రెస్ బలం 19కి ...మిగతా 2లో



## ప్రజా పాలన అప్లికేషన్లను సరి చేసుకోవాలి... మున్సిపల్ చైర్ పర్సన్

వార్త 8లో



## మహిళా చట్టాలపై అవగాహన సదస్సు..

వార్త 8లో



## నూతన జోనల్ కమిషనర్‌కు అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదా..

వార్త 5లో

# భూ సమస్యలపై సత్వరమే స్పందించాలి



**ప్రజా పాలన దరఖాస్తుల పరిశీలనపై వేగం పెంచండి.**

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.**

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

జిల్లాలో భూసమస్యల పై సంబంధిత అధికారులు సత్వరమే స్పందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరమంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లత తో కలసి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రామాలు, పట్టణాల్లో నీటి ఎద్దడి రాకుండా సంబంధిత అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో జాబ్ కార్డ్ ఉన్న కూలీలకు ఉపాధి హామీ పథకం...మిగతా 2లో



## ప్రభుత్వపరంగా నారాయణ కుటుంబాన్ని ఆదుకుంటాం ..బండి రమేష్

వార్త 2లో

# కమలాయపల్లి లో ఇసుక డంపును పట్టుకున్న మద్దూర్ ఎస్ఐ

**చేర్యాల(మద్దూరు), మార్చి 4 అక్షిత ప్రతినిధి:**



మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కమలాయపల్లి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి ఇసుక డంపును ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా అమ్మడానికి నిలువచేసి ఉంచినారని నమ్మదగిన సమాచారంపై, సోమవారం మద్దూర్ ఎస్ఐ యునస్ అహ్మద్ అలీ వెళ్లి డంపులను గుర్తించి చేర్యాల తహసీల్దారి కు తదుపరి చర్య గురించి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక డంపులు నిలువ చేసి ఉంచిన వారిపై చట్ట ప్రకారము కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న,చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు .ఈ కార్యక్రమంలో చేర్యాల మండల ఆర్ ఐ రాజేందర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ రాయితీతో ఆస్తిపన్ను చెల్లించాలి...మునిసిపల్ చైర్మన్ భార్గవ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మునిసిపల్ పరిధిలో ఆస్తిపన్ను వడ్డీపై 90శాతం రాయితీని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పన్నులు చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలని మిర్యాలగూడ మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కోరారు. సోమవారం జారీ చేసిన ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వం మునిసిపాలిటీలలో ఆస్తిపన్ను చెల్లించేందుకు 90శాతం వడ్డీ రాయితీ ఇస్తూ ఫిబ్రవరి 27న జిఓ ఆర్టీ నెంబర్ 101ను మునిసిపల్ పరిపాలన శాఖ జారీ చేసిందని ఆయన తెలిపారు. మిర్యాలగూడలో 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు సుమారు 16 కోట్ల రూపాయలు బకాయిలున్నారని అందులో 8.20 కోట్ల రూపాయలు వడ్డీ అని అయితే జారీ అయిన జిఓ వల్ల మునిసిపాలిటీకి రూ82లక్షలు మాత్రమే వస్తాయని, మిగతా రూ.7.4కోట్ల రూపాయల మేర పన్నుదారులకు లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. ఆస్తి పన్ను వసూలు ప్రత్యేక కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తున్నామని ఆయన అన్నారు.

# మిర్యాలగూడ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు బదిలీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ టీఎస్ పిసిడిసిఎల్ డివిజనల్ ఇంజనీర్ ఎ. వెంకటేశ్వర్లును చీఫ్ జనరల్ మేనేజర్ హెచ్ఆర్డికు వెంటనే రిపోర్ట్ చేయాలని సధరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్ కం మేనేజింగ్ డైరెక్టర్ ముషర్రాఫ్ ఫారుఖీ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. వెంటనే అతన్ని రిలీవ్ చేసి స్థానికంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని నల్లగొండ సర్కిల్ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ ను ఆదేశాలలో పేర్కొన్నారు. పరిపాలన పరంగా జరిగిన బదిలీగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# మిర్యాలగూడ మునిసిపల్ పాలక వర్గం గడువులోపు వైస్ చైర్మన్ ఎన్నిక జరిగేనా ?

(మొదటి పేజీ తరువాయి)

చేరింది. ఒక బిజెపి కౌన్సిలర్ రమాదేవి బిఆర్ఎస్ లో 28మంది ఉన్నారు వారిలో ఐదుగురు కౌన్సిలర్లు మరణించగా 23 మంది ఉన్నారు. వారిలో ఇంకా కొంతమంది కాంగ్రెస్ లోకి ఎప్పుడు వెల్దామా అనే ఆలోచనలో ఉన్నారు. వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తే కాంగ్రెస్ ప్రతిపాదించిన వ్యక్తే గెలిచే అవకాశం ఉంది. కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకత్వంలో ఉలుకు పలుకు లేక పోవడం, అదే బిఆర్ఎస్ కూడ ఎన్నికకు పోయి అభాసు పాలవడమేందుకని అనే ఆలోచనలో ఉన్నట్టు రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. మొత్తం మీద ఏ పక్షం వైస్ చైర్మన్ ఎన్నికకు మొగ్గు చూపడం లేదు. ఇటీవల హుజుర్నగర్ మునిసిపల్ వైస్ చైర్మన్ పదవి ఖాళీ కాగా వెంటనే ఎన్నిక నిర్వహించిన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే వైస్ చైర్మన్ ఖాళీ అయిన విషయాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘానికి అధికారులు నివేదించారు.

# భూ సమస్యలపై సత్వరమే స్పందించాలి.

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. ప్రజాపాలన సేవ కేంద్రాల లలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదిశగా ప్రత్యేక అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. అదేవి దంగా జిల్లాలో వచ్చే లోక్ సభ ఎన్నికల నేపథ్యం లో స్వీప్ కార్యక్రమాలు నియోజక వర్గాల వారీగా చేపట్టాలని , గత శాసన సభ ఎన్నికల్లో నియమిం చిన నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులు ఎంతో నిబద్ధతతో పని చేసారని వచ్చే లోక్ సభ ఎన్నికలలో అదేతరహ అధికారులు తమకు కేటాయించే విధులు సమర్థవంతంగా చేపట్టాలని అన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో వివిధ భూ సమస్యలపై 92 దరఖాస్తులు అందాయని అలాగే ఇతర శాఖల నుండి 39 మొత్తం 131 దరఖాస్తులు అందాయని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సి.ఈ. ఓ అప్పారావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, డి.పి.ఓ సురేష్ కుమార్, డి.ఏ.ఓ శ్రీధర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**అక్షిత న్యూస్ రాయపర్తి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం గృహ జ్యోతి పథకాన్ని రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో సోమవారం పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఉచిత విద్యుత్ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఈ పథకంలో ఇంకా ఎవరైనా అప్లికేషన్ చేసుకొని వారుఉంటే చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ పథకాలు నిరంతరం కొనసాగుతాయని వారు అన్నారు. అనంతరం స్థానికుల సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికతహసిల్దార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈధులకంటి రవీందర్ రెడ్డి, మైలారం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మాచర్ల ప్రభాకర్, ముద్రబోయిన వెంకన్న, సుదర్శన్ రెడ్డి, పిఏసి డైరెక్టర్ కుంట రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఖాన్, బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, ఎస్టీ సెల్ అధ్యక్షులు గూగులోత్ శీను,గబ్బెటబాబు, ఇల్లందుల భగవాన్, చిర్ర మల్లయ్య,యూత్ నాయకుడు మహమూద్, వశపక రాజు, కోఆర్డినేట్ నవీన్, మండల నాయకులు, యూత్ నాయకులుకోతి కళ్యాణ్,అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ ను దర్శించుకున్న సిద్ధార్థ







**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

మండలం ఇసుక బావిగూడెం, తోపుచెర్ల గ్రామ శివారులో కొలువై ఉన్న శ్రీ గంగా దేవమ్మ జాతర ఉమ్మడి గ్రామాల యాదవ సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జాతరకు బిఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ యువ నాయకులు నల్లమోతు సిద్దార్థ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, ఎంపీటీసీ కనకా రెడ్డి, అంజిరెడ్డి, సీతారాంరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి ,వల్లపు వీరన్న, వెంకన్న, సతీష్, శ్రీను, చంటి, సురేష్, యాదయ్య, అమృతారెడ్డి, సోములు, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్






**చేర్యాల,మార్చి 4 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ముత్యాల మరియు చుంచనకోట గ్రామాల నందు సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమ అగర్వాల్ (పౌర పట్టణ మందిరములను) గ్రంథాలయాలను ప్రారంభించినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతి యువకులు గ్రంథాలయమును సద్వినియోగం చేసుకొని, పోటీ పరీక్షలకు కావలసిన విధంగా వినియోగించుకోవాలని, ముఖ్యంగా పాఠశాలల్లోని విద్యార్థులు మీ పాఠశాల సమయం ముగిసిన తర్వాత గ్రంథాలయమును సందర్శించి పుస్తకాలను చదువుకోవాలని అన్నారు. మీకు కావలసిన పుస్తకాల్లో కథలు పరిజ్ఞానం చరిత్ర సంస్కృతి తోపాటు వివిధ రకములైన పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఇప్పటివరకు మన జిల్లాలో 18 గ్రామ పంచాయతీలలో పౌర పట్టణ మందిరాలను మంజూరు కాగా, ఇప్పటివరకు 13 పౌర పట్టణ మందిరాలను ప్రారంభోత్సవం జరిగింది అన్నారు. ఇంకా ఏదైన గ్రామపంచాయతీ వారు ఉచిత వసతి ఏర్పాటు చేసినచో ఆ గ్రామాలలో కూడా పౌర పట్టణ మందిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా పౌలు పట్టణ మందిరములను నిర్వాహకులు ప్రతిరోజు తెరిచి ఉంచాలని, విద్యార్థులకు కావలసిన పుస్తకాలను రిజిస్టర్లో నమోదు చేయించి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయం సంస్థ వారికి తెలియపరచాలని ఆదేశించారు. గ్రంథాలయంలోని చదివే పాఠకులకు గ్రామపంచాయతీ తరపున తాగునీరు మరియు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ప్రత్యేక అధికారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ అలీ, ఎంఈఓ నరసింహారెడ్డి, సిడిపిఓ శారద, మరియు ఆయా గ్రామాల స్పెషలాఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ను కలిసిన చింతనిప్పు కృష్ణ చైతన్య

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

హైదరాబాద్ తెలంగాణ భవన్లో ఖమ్మం పార్లమెంటరీ ముఖ్యనేతల సమావేశం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారిని ఖమ్మం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య మర్యాద పూర్వకంగా కలిశారు.





# ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు....

## - జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ షేక్ రిజ్వాన్ బాషా.....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం నాడు, ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 112 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్ లో లేకుండా నోటీసులు జారీ చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. బాంజిపేట గ్రామం, రఘునాథపల్లి మండలానికి చెందిన బిట్ల నరేష్ భూమికి సంబంధించి తమ ఆస్తిని అమ్మినట్టు ఎటువంటి ఆధారం లేకపోవడంతో సాధా బైనామా రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. కన్నెబోయిన గూడెం గ్రామం, నర్మేట మండలానికి చెందిన జయరాజు తన భూమిని అక్రమంగా తన అన్న పేరు మీదకు రాయించుకున్నాడని, చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని జనగామ ఆర్డీఓకు దరఖాస్తు చేసియున్నారు. పసరమడ్ల గ్రామానికి చెందిన ప్రజలు తమ ఇండ్ల స్థలాలను ఊరి సర్పంచి భయభ్రాంతులకు గురిచేసి 10 మంది ఇళ్ళ స్థలాలను గుంజుకున్నారని, తమ ఇళ్ల స్థలాలను తమకు ఇప్పించాలని జనగామ డిపిఓ కు ఆర్జీ ద్వారా కోరారు. షాపల్లి గ్రామం, జఫర్గడ్ మండలానికి చెందిన అమరేందర్ రెడ్డి తమ భూమి పై విచారణ చేసి తమకు వచ్చే భాగాన్ని ఇప్పించి తమ పేరును నమోదు చేయవలసిందిగా ఎంఆర్ఓ జఫర్గడ్ కి వినతిపత్రం సమర్పించనైనది. చిన్న రామంచర్ల గ్రామం, బచ్చన్నపేట మండలానికి చెందిన అందె మల్లేశం అక్రమ పట్టా భూమి రద్దు కొరకు బచ్చన్నపే తహసిల్దార్ కు దరఖాస్తును సమర్పించినారు. ఈ ప్రజావాణిలో జెడ్పీ సిఈఓ అనిల్ కుమార్, డిఆర్డిఓ మొగులప్ప, సిపిఓ యస్కె. ఇస్మాయిల్, డిఈఓ రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, డిబ్ల్యూఓ జయంతి, డిఎఓ వినోద్ కుమార్, కలెక్టరేట్ ఎఓ రవిందర్, డిపిఓ రంగాచారి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరలు పాల్గొన్నారు.





# కలెక్టరేట్ ఎదుట వృద్ధ దంపతుల ఆత్మహత్యాయత్నం

**- కోడలి నుంచి జీవనభృతి ఇప్పించాలంటూ కలెక్టర్ కు వేడుకోలు**

**- మరణించిన కొడుకు ఉద్యోగం చేస్తున్న కోడలు అత్తమామలను పట్టించుకోని వైనం**

సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి :

పోలీస్ ఉద్యోగం చేస్తున్న ఒక్కగానొక్క కొడుకు తమను ఎంతో సంతోషంగా చూసుకుంటాడని ఆనందపడ్డారు ఆ తల్లిదండ్రులు... కొడుకు కులాంతర వివాహం చేసుకున్నప్పటికీ ఆమోదించి అక్కున చేర్చుకున్నారు... నిండు నూరేళ్లు ఉండాల్సిన కొడుకు చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో కానరాని లోకాలకు వెళ్లడంతో



కన్నీరు మున్నీరయ్యారు.. కొడుకు ఉద్యోగం కోడలికి రావడంతో సంతోషపడ్డారు... ఉద్యోగం చేస్తున్న కోడలు పట్టించుకోకపోవడంతో ఆవేదన చెంది సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఆత్మహత్య ప్రయత్నంకు ఒడిగట్టిన వృద్ధ దంపతుల సంఘటన అందరిని కలచివేసింది. తెలిసిన వివరాల ప్రకారం మునగాల గ్రామానికి చెందిన పిడమర్తి ఎలిశమ్మ వెంకన్న దంపతులకు చిరంజీవి అనే కుమారుడు ఉన్నాడు. ఆయన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద ఇంటలిజెన్స్ విభాగంలో కానిస్టేబుల్ గా పని చేస్తూ కులాంతర వివాహం చేసుకొని 6-6-2022లో రోడ్డు ప్రమాదంలో మరణించాడు. భర్త చిరంజీవి మరణించడంతో కోడలు బొమ్మన బోయిన రజినీకి డిజిపి కార్యాలయం హైదరాబాదులో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం ఇచ్చారు. 28-8-2023న వయోవృద్ధులైన



చిరంజీవి తల్లిదండ్రుల పోషణ కోసం కోదాడ ఆర్డిఓ రజిని జీతం నుంచి ప్రతినెల 5000 ఇచ్చేలా నిర్ణయించారు. అలాగే చిరంజీవికి ఉన్న ఆస్తిలో ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ ను మూడు వాటాలుగా తీర్మాణంచి ఒక వాటా చిరంజీవి తల్లిదండ్రులకు, మరో వాట ఒక్క అమ్మాయికి, ఇంకో అమ్మాయికి ప్రభుత్వం నుంచి వచ్చే ఉద్యోగం రజినీకి ఇచ్చేలా ఒప్పందాలు చేశారు. ఈ ఓప్పందానికి అంగీకరిస్తూ రజిని సంతకాలు చేసినప్పటికీ అమలు చేయకుండా తాను డిజిపి కార్యాలయంలో ఉద్యోగస్తురాలినని తనను ఎవరు ఏమీ చేయలేరని ఎలాంటి బెనిఫిట్స్ మీకు ఇవ్వలేనని దిక్కున చోట చెప్పుకోవాలంటూ మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తుంది. మనమరాళ్లను కూడా చూడకుండా కులం పేరుతో దూషించి మమ్మల్ని ఎన్నోసార్లు ఇంటి నుంచి బయటకు గెంటి వేసిందని రిక్షా తొక్కి కాయ కష్టం చేసి చదివించి ప్రయోజకుడ్ని చేసిన కొడుకు ఉద్యోగం సాధించి కానరాన్ని లోకాలకు వెళ్లాడని ఇప్పుడు మాకు దిక్కు ఎవరని ప్రశ్నించారు. తిండి కూడా లేని నిరుపేదలమని మా యందు దయవుంచి జీవన భృతి కల్పించాలని వారు జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులను వేడుకున్నారు.

# జోరుగా అక్రమ నిర్మాణాలు పట్టించుకోని అధికారులు




అక్షితన్యూస్ ఘట్కేసర్ సోమవారం 4

ఘట్కేసర్ మండల్ వెంకటపూర్ లొ అక్రమ పెంట్ హౌస్ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి వెంకటాపూర్లో అక్రమ అంతస్తులు హైదరాబాదును తలపిస్తున్నాయి గ్రామ సెక్రెటరీ ఏ లాంటి చర్యలు తీసుకోవడం లేదని వెంకటాపూర్ గ్రామ ప్రజలు అనుకుంటున్నారు ప్రభుత్వ ఆదానికి గండి కొడుతున్న అధికారులు చూసి చూడనట్టు ఉండడం అనుమానానికి తావిస్తుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# 6 న ఖమ్మంలో జాబ్ మెళా

ఖమ్మం/అక్షిత బ్యూరో :



ఖమ్మం జిల్లా లోని నిరుద్యోగ యువకులకు డోసైల్ ఆన్లైన్ మార్టు నందు ఖమ్మం స్టోర్ నందు పనిచేయుటకు మొత్తం డెలివరి బోయ్స్ (100) ఖాళీలకు గాను ఉద్యోగాలు కలిపించేందుకు ఉపాధి కల్పనా శాఖా ఆద్వర్యంలో ఈ నెల 6 న జాబ్ మేళా మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటీఐ కళాశాల టేకులపల్లి ఖమ్మం) నందు నిర్వహిస్తున్నామని ఈ సదావకాశాన్ని పదో తరగతి పాసై 18 నుండి 35 సంవత్సరముల గల నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనశాఖాదికారి శ్రీ కొండపల్లి శ్రీరామ్ ఓ ప్రకటనలో తెలిపారు.

# కూకట్ పల్లి లో ఈటెల రాజేందర్ కి సంపూర్ణ మద్దతు... వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:



వివేకానంద నగర్ కాలనీలోని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో కూకట్పల్లి కి చెందిన బిజెపి నాయకులతో మాజీ మంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తనకు మద్దతు తెలపాలని బిజెపి నాయకులను కోరారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా నియమితులైన ఈటెల రాజేందర్ కి కూకట్పల్లి బిజెపి నాయకుల తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తూ పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. మల్కాజిగిరి ఎంపీ గా ఈటెల రాజేందర్ ని భారీ మెజార్టీతో గెలిపించి మోడీకి బహుమతిగా అందిస్తామని అన్నారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా ఈటెల రాజేందర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు,వడ్డేపల్లి శ్రీనివాస రావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ నాయినేని పవన్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజయ్య మైనార్టీ నేత చోటబాబా

ఖమ్మం/అక్షిత బ్యూరో :

తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ని రాష్ట్ర మైనార్టీ నాయకులు ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోట బాబా నిన్న వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు.రాజయ్య కి శుభాకాంక్షలు తెలిపారు.



# వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ గా రఘుపతి ఎన్నిక

అక్షిత న్యూస్ రాయపర్తి

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సేల్ రాష్ట్ర అధ్యక్షులు నగరగిరి ప్రితం జిల్లా అధ్యక్షులు నరకుడు వెంకటయ్యలు కొండూరు గ్రామానికి చెందిన గుండె రఘుపతిని వరంగల్ జిల్లా ఎస్సీ సేల్ జనరల్ సెక్రెటరీగా నియమిస్తున్నట్లు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రఘుపతి మాట్లాడుతూ ఇ%శీ%దుకు సహకరించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డీ,ఇంఛార్జి ఝాన్సీ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ,నాకు నాపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన ఎస్సీ సెల్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎస్సీల అభివృద్ధి కోసం, హక్కుల కోసం కృషి చేస్తానని తెలిపారు.



# నూతన జోనల్ కమిషనర్ కు అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదా..

### ఇష్టానుసారంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు.

### అక్రమ నిర్మాణాలకు రాజకీయ నాయకుల అండదండలు..

### అక్రమ కట్టడాల కూల్చివేతకు వెనకాడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి జోన్ పరిధిలోని సర్కిల్ 24లో టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతి మత్తులో కూరుకుపోయి మొద్దు నిద్ర వీడటం లేదు.కూకట్ పల్లి జోనల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అభిలాష అభినవ్ రాకతోనైనా ఈ అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడుతుందని ప్రజలు భావించిన ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్టుగా ఉంది. అక్రమ కట్టడాలు కనిపించడం లేదా కనిపించిన చర్యలు తీసుకోవడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.గత ప్రభుత్వంలో జోనల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన మమత విధులలో ఉన్నన్ని రోజులు ఏ ఒక్క అక్రమ నిర్మాణం కూడా పూర్తిగా కూల్చిన దాఖలాలు లేవు. అందుకు ప్రధాన కారణం ఇక్కడి రాజకీయ నాయకులే కారణమని స్థానికులు ఎన్నోసార్లు విమర్శించారు .అయినప్పటికీ కూకట్పల్లి జోన్ సర్కిల్ పరిధిలో తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా భారీ అక్రమ నిర్మాణాలు నిర్మించారు వందల సంఖ్యలో ఉన్న అక్రమ నిర్మాణాలు ఒకటి రెండు నిర్మాణాలను మాత్రమే తూతూ మంత్రంగా కూల్చివేసి వారి స్వలాభం కోసం వదిలేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూకట్ పల్లి జోన్ కు జోనల్ కమిషనర్ గా అభిలాష అభినవ్ ఐఏఎస్ ను ప్రభుత్వం నియమించింది. నూతనంగా జోనల్ కమిషనర్ బాధ్యతలు తీసుకున్న అభిలాష అభినవ్ కూడా అక్రమ కట్టడాలపై చర్యలు ప్రారంభించడం లేదని స్థానికులు వాపోతున్నారు.

**ఇష్టానుసారంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు.**

కూకట్ పల్లి సర్కిల్ 24 పరిధిలోని ఆల్విన్ కాలనీ,కమల ప్రసన్న నగర్, పాపారాయుడు నగర్, వివేకానంద నగర్,అడ్డగుట్ట,శ్రీనివాస్ నగర్ కాలనీలలో అక్రమ నిర్మాణాలకు అంతు పంతులు లేకుండా పోతుంది.ఈ భారీ అక్రమ నిర్మాణాల కుజిహెచ్ఎంసి నియమ నిబంధనలు ప్రకారం నిర్మాణం చుట్టూ సెట్ బాగ్స్ వదిలి నిర్మాణం చేపట్టాలి ఎలాంటి సెట్ బాగ్స్ లేకుండా నిర్మించడమే కాకుండా అదనపు ఫ్లోర్లు సెల్లార్ నిర్మిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణం చేపడుతున్న సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వదిలేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి అక్రమ నిర్మాణాలు వల్ల రాబోవు కాలంలో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని వెంటనే నూతనంగా జోనల్ కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన అభిలాష్ అభినవ్ టౌన్ ప్లానింగ్ ఏ సి పి, టీ పీ ఎస్, లపై చర్యలు తీసుకొని అక్రమంగా నిర్మించిన ఈ నిర్మాణాలను పూర్తిగా కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు..

**అక్రమ నిర్మాణాలకు రాజకీయ నాయకుల అండదండలు..**

కూకట్పల్లిలో నిర్మిస్తున్న ఈ అక్రమ నిర్మాణాలకు స్థానిక రాజకీయ నాయకులు పూర్తి అండ దండగ నిలుస్తున్నారు. తత్పలితంగా అక్రమ నిర్మాణాల విషయంలో అనేక మార్లు సెంట్రింగ్ కూలీ ఎంతోమంది అమాయలు మృత్యుంజయడం ఈ డివిజన్లో జరిగి0ది.అక్రమ నిర్మాణాల విషయంలో ఎన్నో ఆరోపణలు ఎదుర్కొని ఎంతోమంది కార్మికులు మృతి చెందిన కూడా ఈ అధికారులపై చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులు సైతం వీరిపై చర్యలు తీసుకోవడానికి వెనకాడ వెనుక రాజకీయ నాయకులు అన్నది జగమెరిగిన సత్యం. అన్న ఆరోపణలు వచ్చాయి. ఇన్ని అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై కానీ అక్రమ కట్టడాలపై గాని ఎలాంటి చర్యలు తీసుకోవడానికి జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ ఉన్నత అధికారులు మాత్రం వెనకడుగు వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కూకట్పల్లి సర్కిల్ 24 లో గతంలో అక్రమ నిర్మాణం ప్లానింగ్ విభాగంలో రాజకీయ పలుకుబడి ఉంటే వంద మంది చనిపోయిన చర్యలు ఉండవు అని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## 57,336 సర్వే గల ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను తొలగించాలి. కుమార్ యాదవ్




**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ సర్వేనెంబర్ 57, 336 గల ప్రభుత్వ భూముల్లో వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరుతూ జిహెచ్ఎంసి ప్రజావాణిలో జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ డివిజన్ లో ఉన్న వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వెంటనే అక్రమ నిర్మాణాలు తొలగించి ప్రజలకు ఉపయోగకరమైన ప్రభుత్వ దావఖాన, క్రీడా స్థలము, మహిళా భవన్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, ప్రభుత్వ జూనియర్ %ఌ% డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ని కోరడం జరిగిందన్నారు.అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తుల పైన మరియు సహకరిస్తున్న అధికారుల పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ని కోరమని అన్నారు. ఇట్టి విషయాల పైన జోనల్ కమిషనర్ మేడం వెంటనే స్పందించి వీలైనంత త్వరగా రెవెన్యూ అధికారులతో మాట్లాడి సర్వే నిర్వహించిప్రభుత్వ ప్రభుత్వ భూములను కాపాడడానికి ప్రయత్నం చేస్తామని అనడం సంతోషమని అన్నారు.అలాగే మహంకాళి నగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ రోడ్లు మంచినీటి సమస్యలు, చెరువుల్లో గుర్రపు డెక్క తీసివేత మరియు దోమల సమస్య, అలాగే హిందూ స్మశాన వాటిక సమస్యలు కూడా వారి దృష్టికి తీసుకుపోగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తామని చెప్పారు అని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, సీనియర్ నాయకులు కేశవరావు, అరుణ్ కుమార్,మణిభూషణ్, డివిజన్ నాయకులు రఘు, సంతోష్,ప్రకాష్,శ్రీనివాస్ రెడ్డి, మహిళా నాయకురాలు అనూష,జ్యోతి, అలాగే మహంకాళి నగర్ కాలనీవాసులు,జయ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులే

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ : పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని, సిపిఐ తోనే సమస్యల పరిష్కారం సాధ్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం జక్కలొద్దిలో గుడిసెలు వేసుకున్న 2700 కుటుంబాలు వివిధ పార్టీల నుండి సిపిఐ లో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారందరికీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎన్. బాలమల్లేష్ పార్టీ కండువాలు కప్పి సిపిఐలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ బూర్జువా పార్టీలు అధికారం కోసమే పని చేస్తాయని, ఆ పార్టీలకు ఎన్నికలపుడే ప్రజల సమస్యలు గుర్తుకు వస్తాయని అన్నారు. కానీ ఎర్రజెండా పార్టీలు నిరంతరం ప్రజల మధ్యనే ఉంటాయని అన్నారు. దేశంలో వందేళ్లుగా అనేక త్యాగాలతో పునీతమై సజీవంగా ఉన్న పార్టీ సిపిఐ అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, తెలంగాణలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి వేలాది మంది త్యాగాలతో ప్రజల కోసమే పనిచేస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం లక్షలాది మందిని సమీకరించి భూపోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ ది మాత్రమే నని అన్నారు. వరంగల్ లో ఎం. కాళిదాస్, హనుమకొండలో బి ఆర్ భగవాన్ దాస్ లాంటి నాయకులు పేదలను సమీకరించి గుడిసెలు వేయించారని గుర్తు చేశారు. సిపిఐ నాయకులు నిరంతరం పేదల గురించే ఆలోచిస్తారని, గాలి, నీరు, భూమి,ఆకాశం ఉన్నంత కాలం ఎర్రజెండా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాలమల్లేష్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యమని అన్నారు. అసెంబ్లీలో ఒక్క ఎమ్మెల్యే ఉన్నా ప్రజలందరి గొంతుకగా నిలిచారని, కార్మిక, శ్రామికుల గళాన్ని వినిపిస్తున్నారని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థులనే గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్ మియా, పనాస ప్రసాద్, జిల్లా నాయకులు దండు లక్ష్మణ్,సిరబోయిన కరుణాకర్ అక్కపెల్లి రమేష్, సంగి ఎలేందర్ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ లో 2700 కుటుంబాలు చేరిక**

ఈ సందర్భంగా రామ సురేందర్ నగర్ కమిటీ సభ్యులు రామ సందీప్, గజ్జ చందు, ఆద్వర్యంలో కలకోటి శ్యామ్, కొత్తూరు అనిల్ రాజు, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్,కోట విజయ్ కుమార్, తుల బాబు, కార్తీక్, కొంగర వశీ, కోమల, రేణుక, ఎం. లావణ్య, అనూష,సమలత, స్వప్న, ప్రమీల, వజ్ర, సరిత, సుకన్య, షాహిని, రాజు, రేవతి , ప్రవలిక, దాసారపు అనిల్, శంకర్ తదితరులు సిపిఐ లో చేరారు.



# ఖమ్మంలో కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ స్టోర్‌ను ప్రారంభించిన సాయి సిల్క్స్ కళామందిర్

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఎథ్నిక్ అపెరల్ రిటైలర్ సాయి సిల్క్స్ కళామందిర్ లిమిటెడ్ తమ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసే దిశగా కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ఫార్మాట్‌లో ఖమ్మంలోని బైపాస్ రోడ్‌లో తమ 59వ స్టోర్‌ను ప్రారంభించింది. దీనితో పాటుగా కస్బా బజార్ లో ఉన్న కళామందిర్ స్టోర్‌ను కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ఫార్మాట్లోకి మార్చింది. ఈ స్టోర్ ను శ్రీ త్రిదండి అహోబిల రామానుజున జీయర్ స్వామి ప్రారంభించారు. తెలంగాణలో సంస్థకు ఇది 26వ స్టోర్. ఈ స్టోర్ బనారసి పటోలా కోట పైథాని, ఆర్గాంజ కుప్పడం మరియు కాంచీపురం పట్టు చీరలు వంటి ప్రీమియం ఎథ్నిక్ చీరలు వివాహ అకేషన్ వేర్ కోసం హ్యాండ్లూమ్‌లను అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక మరియు తమిళనాడులో విస్తృత స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థ అల్ట్రా-ప్రీమియం మరియు ప్రీమియం చీరలు లెహంగాల తో పాటుగా పురుషులు మరియు పిల్లల సంప్రదాయ వస్త్ర శ్రేణి సహా అనేక రకాల ఉత్పత్తులను అందిస్తుంది. సాయి సిల్క్స్ కళామందిర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ చలవాడి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రిటైల్ కార్యకలాపాలను విస్తరింపజేస్తున్నందుకు సంతోషిస్తున్నాము. ఇప్పటికే తెలంగాణా లో మమ్మల్ని సాదరంగా స్వాగతించారు. ఈ కారణం చేతనే ఇక్కడ మాకు అత్యధిక సంఖ్యలో స్టోర్ లు వున్నాయి. ప్రణాళికాబద్ధమైన రిటైల్ విస్తరణ వ్యూహం ద్వారా ఎత్నిక్ వేర్ మార్కెట్‌లో మా కార్యకలాపాలను విస్తరించడం ద్వారా వృద్ధిని సాధించడానికి కట్టుబడి ఉన్నాము అని అన్నారు. 2023 ఆర్థిక సంవత్సరంలో తమ మొత్తం ఆదాయం లో 44.90% ను తెలంగాణ అందించిందని గుర్తించాము. తెలంగాణలో మరో అధ్యాయానికి తెరతీసే ప్రయాణాన్ని ప్రారంభించినందున మా విజయ పథాన్ని కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నాము అని ప్రసాద్






చలవాడి తెలిపారు. భారతదేశపు అతిపెద్ద చీరల మార్కెట్ కావడంతో పాటుగా చీరల విక్రయాలలో 50% వాటా కలిగిన దక్షిణ భారత మార్కెట్‌పై దృష్టి పెట్టాలని ఎథ్నిక్ అపెరల్ రిటైలర్ సాయి సిల్క్స్ యోచిస్తోందన్నారు.

# తమ భూముల్లో అక్రమ నిర్మాణాలు ఆపాలని కోరినా పట్టించుకోని అధికారుల మీద పోలీసు కేసు పెట్టిన బాధితుడు

వరంగల్, అక్షిత బ్యూరో:



తన వారసత్వ బూమి కబ్జా కు గురి ఐతున్న విషయం పలు మార్లు సంబంధిత ప్రభుత్వ అదికారులు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోని కారణంగా సదరు అధికారుల పై ఇంతే జార్ గంజ్ పోలీస్ స్టేషన్లో వరంగల్ జిల్లా కలెక్టర్,గ్రేటర్ కమీషనర్, ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ ఇంఛార్జి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రాధిక గుప్తా, రెవిన్యూ డివిజనల్ వరంగల్ అధికారి వాసు చంద్ర, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ హర్షవర్ధన్, డిప్యూటీ కమిషనర్ కాశిబుగ్గ సర్కిల్ కృష్ణారెడ్డి, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఇతర ప్రభుత్వ అధికారులపై దేశాయిపేట చిన్న వడ్డేపల్లి చెరువు ఎఫ్టీఎల్ భూమిలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై జిల్లా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నందున వీరిపై పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చి రశీదు పొందినట్టు జన్ను నూతన్ బాబు తెలిపాడు తనకు న్యాయం జరిగే దాకా న్యాయ పోరాటం చేస్తానని తెలిపాడు.

# పార్లమెంటు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలుపు ఖాయం

-ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

-రాష్ట్రంలో కాంగ్రెస్ విధానాలు హర్షణీయం

-ఒక్కొక్కటిగా ప్రకటించిన హామీలు అమలు

మెగా డీఎస్సీ ప్రకటించిన ప్రభుత్వం 11062 ఉద్యోగ నియామకాలు

ఖమ్మం/అక్షిత బ్యూరో :

పార్లమంటే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించి 11062 ఉద్యోగ నియమాకాలను చేపట్టినందుకు సోమవారం తన నివాసంలో నగర కాంగ్రెస్ నాయకులతో కలిసి వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హామీల్లో ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల సమయంలోనే 90 శాతం పూర్తి చేసిందని ఆరుగ్యారేంటిలో నాలుగు గారెంటీలు రూపు కార్యాచరణలో ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంలో వెనకడుగు వేయడం లేదని తెలియజేశారు. రాష్ట్రంలో మెగా డీఎస్సీ ప్రకటించిన ప్రభుత్వం 11062 ఉద్యోగ నియమాకాలు చేపట్టడం అభినందించదగిన విషయమని అన్నారు. రాష్ట్రంలో మారు మూల గ్రామం వరకూ అభివృద్ధి సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని గత ప్రభుత్వంలో ఉన్న దళారులు కమీషన్ల వ్యవస్థ పూర్తిగా రద్దు అయిందని అన్నారు. కాంగ్రెస్ అంటే అభివృద్ధి అని మరో మరో రాష్ట్రంలో రుజువు అయిందని వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానిగా చేసి దేశం రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఖమ్మంలో ఘనంగా ఎస్సీ బాలుర హాస్టల్ (బి) వార్షికోత్సవం

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరంలోని ఎస్సీ బాలుర వసతి గృహం (బి) హాస్టల్ వార్షికోత్సవం ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ హాజరైనారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల ఆటపాటల మధ్య హాస్టల్ వార్షికోత్సవం నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. (బి) హాస్టల్లో ప్రతి సంవత్సరం వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా జిల్లాలోని ప్రతి హాస్టల్లో కూడా హాస్టల్ డే జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మూలంగా విద్యార్థుల్లో నూతన ఉత్తేజం వస్తుంది. ఈ సంవత్సరం 10 వ తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం కొరకు వసతి గృహ సంక్షేమ అధికారులు ఉపాధ్యాయులు కష్టపడుతున్నారని అదే విధంగా వసతిగృహాలలో విద్యార్థులకు అన్ని వసతులు సమకూరుస్తున్నామని మెనూ సక్రమంగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పడం జరిగింది. అనంతరం (బి) హాస్టల్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం ఎ ఎస్ డబ్ల్యూ ఓ ఏ శ్రీలత ఎస్ సి బాలుర హాస్టల్ (బి) వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు వసతిగృహ సంక్షేమ అధికారులు యన్. నాగేశ్వరరావు కె. తిరుపతి రావు ఎన్ విజయ ఎం విజయలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు నాలుగో తరగతి సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా యంగ్ ఇన్నోవేటీవ్ ఛాలెంజ్ ప్రోగ్రాం...

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

పేద పిల్లలకు అండగా నిలుస్తూ,సమాజ సేవే ధ్యేయంగా పనిచేస్తున్న యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఎన్జీవో నిర్వహిస్తున్న ట్రయిల్ల్ బేజర్ కమ్యూనిటీ ల్యాబ్ ఎల్లమ్మ బండ లో యంగ్ ఇనోవేటివ్ ఛాలెంజ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఛాలెంజ్ లో గోల్కొండ జిహెచ్ఎస్ తెలుగు మీడియం, జెడ్పిహెచ్ఎస్ శంషీగూడ పాఠశాలలనుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారు తయారుచేసిన నమూనాలను ప్రదర్శించారు. ఆవిష్కరణలను కమ్యూనిటీ సభ్యులు సందర్శించి,న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి మంచి ప్రతిభ కనబరిచిన గ్రూప్ లకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి గోల్కొండ జిహెచ్ఎస్ స్కూల్ స్మార్ట్ టాయిలెట్ సిస్టం. రెండవ బహుమతి జెడ్పిహెచ్ఎస్ శంషాగూడ స్మార్ట్ వాటర్ హీటర్ సిస్టం. మూడవ బహుమతి గోల్కొండ జిహెచ్ఎస్ స్కూల్ స్మార్ట్ బ్లైండ్ గ్లాసెస్. నాలుగవ బహుమతి జెడ్ పి హెచ్ ఎస్ శంసిగూడ ఫ్లడింగ్ ఎయిర్ బ్యాగ్ సిస్టమ్ పాల్గొన్న విద్యార్థులందరికీ షీల్డ్ ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యునైటెడ్ సిబ్బంది మేనేజర్ రాములు,అసోసియేట్ ప్రశాంత్ ప్రాజెక్టు లీడ్ రమేష్,రాజేష్,శ్రీపతి,మాధవి హరీష్,కృష్ణ,సంపతి పవన్ ఇంక్విలాబ్,సిబ్బంది,హరీష్,శ్రవణ్,వివేక్ పాల్గొన్నారు.



# నగరంలోని అభివృద్ధి పనుల కొనసాగింపునకు స్మార్ట్ సిటీ బోర్డు ఆమోదం

**వరంగల్, అక్షిత బ్యూరో:**




వరంగల్ నగరంలో స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 13 అభివృద్ధి పనుల కొనసాగింపు నకు స్మార్ట్ సిటీ బోర్డు అనుమతి మం జూరు చేసిందని అధికారులు తెలిపారు. సోమవారం వర్చువల్ విధానంలో నిర్వహించిన 26వ స్మార్ట్ సిటీ బోర్డు సమావేశంలో హైద్రాబాద్ నుండి జిడబ్ల్యూ ఎస్ సిసి ఎల్ చైర్మన్ అండ్ రాష్ట్ర ఎం యు ఐ డి సెక్రెటరీ దాన కిషోర్, బోర్డ్ సభ్యులు సి డి ఎం ఏ దివ్య దేవరాజన్, ఆయా ప్రాంతాల నుండి నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ జిల్లా కలెక్టర్ బల్దియా ఇంచార్జ్ కమిషనర్ జీడబ్ల్యుఎస్ సి సి ఎల్, ఎం డి, సిఈఓ ప్రావీణ్య, బోర్డ్ సభ్యులు కుడా విసి, జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, హన్మకొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్/ బల్దియా ఇంచార్జ్ కమిషనర్/జీ డబ్ల్యు ఎస్ సి సి ఎల్ సిఎండి మాట్లాడుతూ ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ పథకం లో భాగం గా గత ఏజెండా లో ఆమోదం పొంది కొనసాగుతున్న బయోమైనింగ్, స్మార్ట్ సిటీ ఫేజ్-1,2 పనులు, నాలాల పునరుద్ధరణ, రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, దసరా రోడ్డు, గవిచర్ల రోడ్డు, వడ్డేపల్లి బండ్, భద్రకాళి బండ్,ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐ సి సి సి) తదితర 13 పనులను గడువును జూన్-2024 వరకు పొడిగిస్తూ బోర్డ్ ఆమోదించిందని, స్మార్ట్ సిటీ జీ డబ్ల్యు ఎస్ సి సి ఎల్ ఎం డి పరిధిలో మంజూరు చేసిన 12 అదనపు అభివృద్ధి పనుల కొనసాగింపునకు స్మార్ట్ సిటీ బోర్డ్ ధృవీకరించిందని మేనేజింగ్ డైరెక్టర్ ప్రావీణ్య తెలిపారు. అదేవిధంగా జిడబ్ల్యు ఎస్ సి సి ఎల్ ద్వారా గతంలో మంజూరు చేసి 5 అభివృద్ధి పనుల స్థానంలో ఇతర అభివృద్ధి పనులు ప్రతిపాదించిన నేపద్యంలో అభివృద్ధి పనుల అనుమతులు రద్దుకు ప్రతిపాదించగా బోర్డ్ ఇట్టి పనులను రద్దు చేసింది. ఈ సందర్భం గా ప్రస్తుతం కొనసాగుతున్న పనుల పురోగతిని బోర్డు సభ్యులకు ఎండి వివరించారు. ఈ వర్చువల్ కార్యక్రమం లో కుడా సి పి ఓ అజిత్ రెడ్డి,బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర,ఈ ఈ భీమ్ రావు, శ్రీనివాస్ రావు, స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన జడ్పిటిసి పుల్లెంల సైదులు





**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

మండలం కేంద్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన జడ్పిటిసి పుల్లెంల సైదులు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధిస్తాయని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కానుంచి అభివృద్ధి పనులు తొందరగా జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అరూరి నరేష్ ,పుల్లెంల నరసింహ, కట్ట సిద్ధార్థ రెడ్డి, వెంకటరెడ్డి, పింగల్ రెడ్డి, వెంకన్న, తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సానికుడిలాగా పని చేయాలి..

## ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,ప్రతి కార్యకర్త ఒక్క సానికుడిలాగా పని చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ సోమవారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్ డివిజన్ సిద్దిక్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బస్తీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు దిశగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని సమీక్ష సమావేశం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు నందు,గోపాల్ గౌడ్,ఫాజిల్, గణేష్, రవి యాదవ్,వినయ్ రెడ్డి,గల్ రెడ్డి, వెంకట స్వామి, అప్పల్ కుమార్ యాదవ్,యోగి రెడ్డి, యాదయ్య గౌడ్,రవి కుమార్,నర్సిములు,దాస్, ఆకాష్,లక్ష్మీ బాయి, సైదమ్మ, ఏడుకొండలు, రిషి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

# నిండు ప్రాణానికి రెండు చుక్కలు...

**మాదాపూర్ అక్షిత ప్రతినిధి..**

తల్లిదండ్రులు తమ 5 ఏళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆశా వర్కర్లు సునీత, సాయి చంద్రా లు అన్నారు. మాదాపూర్ గుట్టల బేగం పేట్ లోని పోచమ్మ దేవాలయం లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని సోమవారం 107 ఇండ్లను తిరిగి 17 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.తల్లిదండ్రులు తప్పక ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకుని తమ చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని,పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడేందుకు వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ఐదేళ్లలోపు పిల్లలందరికీ విధిగా పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని పోలియో చుక్కలు చిన్నారులకు శ్రీ రామ రక్షయని, ఆరోగ్య భారత్‌ను నెలకొల్పేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.



# ప్రజా సమస్యలను స్టాండింగ్ కమిటీలో ప్రస్తావించి సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తా..కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన మియాపూర్ డివిజన్ గౌరవ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మయూరి నగర్ కాలనీ వాసులు.ఈ సందర్భంగా స్టాండింగ్ కమిటీ సభ్యులు శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను స్టాండింగ్ కమిటీలో ప్రస్తావించి సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు, నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను గుర్తించి విశేష అభివృద్ధి కోసం కృషి చేస్తానని శ్రీకాంత్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మయూరి నగర్ కాలనీ వాసులు చంద్రిక, జహంగీర్, కృష్ణ ,ప్రవీణ్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి,వెంకటరామిరెడ్డి ,హరిబాబు, సుదీర్ , క్రాంతి,అంజన్, సంతోష్ ,గోపాల్ రెడ్డి, హరిబాబు, వర ప్రసాద్, సాహిత్య, రాధాకృష్ణ, శేషు, రాజు, వర్మ , సోమరాజు , రాధాకృష్ణ ఆంజనే యులు చౌదరి, సురేంద్ర, పవన్,మరియు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన అప్లికేషన్లను సరి చేసుకోవాలి... మున్సిపల్ చైర్ పర్సన్

**చేర్యాల,మార్చి 4 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మున్సిపల్ పట్టణంలో ఇటీవల జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో పట్టణవాసులు అప్లికేషన్లు చేయని వారు మరియు అప్లై చేసిన వారు, ఏమైనా సెల్ నెంబరు ,ఆధార్ నెంబర్, రేషన్ కార్డు నెంబర్ ఇవ్వకపోతే లేదా ఏదైనా తప్పులు ఉంటే సరి చేసుకొనుటకు, సోమవారం చేర్యాల మున్సిపాలిటీ ద్వారా రెండు సెంటర్స్ ను ఏర్పాటు చేయగా, సోమవారం ఈ సెంటర్లను మున్సిపల్ చైర్ పర్సన్ అంకుకారి స్వరూప రాణి ప్రారంభించి నారు. ఒకటి అంగడి బజార్ యుపిఎస్ ఉర్దూ స్కూల్ నందు, రెండవది మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేశారు. ఈ రెండు సెంటర్లలో మొదటిరోజు ఆరు కొత్త అప్లికేషన్లు రాగా, పాత వాటిలో 76 అప్లికేషన్లు సరి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్ మరియు కో ఆప్షన్ సభ్యులు ఆరోగ్యారెడ్డి, కమిషనర్ పన్నీరు రమేష్ , మేనేజర్ ప్రభాకర్ , మరియు మున్సిపల్ సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన సదస్సు..

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

మహిళా హక్కులు చట్టాలపై ప్రతి మహిళకు అవగాహన కలిగి ఉండాలని అంగన్వాడి అబ్బాయి పాలెం సెక్టర్ సూపర్వైజర్ విజయ అన్నారు. సోమవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా సదస్సు నిర్వహించారు. మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించారనీ తెలిపారు. మహిళలపై వేధింపులు దాడులు దౌర్జన్యాలు జరిగినప్పుడు, షిటీం పోలీస్ శాఖకు ఫిర్యాదు చేయడంతో రక్షించబడ తారన్నారు. సమాజంలో పురుషులతో సమానంగా మహి ళలకు అన్ని హక్కులు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోలేక పోతున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కామెంట్ల విజయకాంత, అలవాల సరస్వతి, ధారావత్ లలిత, డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు ఉన్నారు.

# నూతన అదనపు కలెక్టర్ శ్రీమతి లతకు అభినందనలు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి లతను కోదాడ ఆర్డిఓ ఆర్ సూర్యనారాయణ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు. రెవెన్యూపరమైన పాలనా పరమైన అంశాలపై శాఖ పరంగా సూచనలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కోదాడ డివిజన్ లో రెవెన్యూ పరమైన అంశాలను వివరిం చారు. ఈ కార్యక్రమంలో కోదాడ, మునగాల, నడిగూడెం, అనంతగిరి ఎమ్మార్వో లు సాయి గౌడ ఆంజనేయులు జయమాలిని రవికుమార్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా నామ

## -హైదరాబాద్ లో జరిగిన పార్టీ ఖమ్మం జిల్లా నేతల సమావేశంలో ఈ మేరకు చర్చించి ప్రకటించిన కేసీఆర్

## -పార్టీ శ్రేణుల హర్షం - వాడవాడలా సంబురాలు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

అంతా ఊహించినట్లే బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ నామ నాగేశ్వరరావు పేరును కేసీఆర్ ఖరారు



చేశారు. సోమవారం హైదరాబాద్ లో పార్టీ ఖమ్మం జిల్లా నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ ఈ మేరకు నిర్ణయించి ప్రకటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఎంపీగా రెండు సార్లు అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించిన నామ నాగేశ్వరరావు 2009 2019 లోక్ సభ ఎన్నికల్లో బ్రహ్మాండమైన మెజార్టీతో సునాయాసంగా గెలుపొందారు.2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పై 1 లక్షా 68 వేల 62 ఓట్ల భారీ మెజార్టీ తో ఖమ్మం ఖిల్లాపై విజయకేతనం ఎగురవేశారు.ఆ తర్వాత నుంచి పార్టీ లోక్ సభా పక్ష నేత గా లోక్ సభలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల వాణిని బలంగా వినిపిస్తూ తనదైన శైలిలో ప్రజల మద్దతుతో ముందుకు దూసుకుపోతున్నారు. 2005 నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్న నామ బీఆర్ ఎస్ లో 2019 మార్చి లో జాయిన్ అయి పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఖమ్మం పార్లమెంట్ బరిలో నిలిచి ప్రత్యర్థి పార్టీపై ఘన విజయం సాధించారు. పూర్వ వరంగల్ జిల్లా డోర్నకల్ మండలం బలపాల గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో నామ ముత్తయ్య నామ వరలక్ష్మి దంపతులకు పెద్ద కుమారుడిగా జన్మించారు. పారిశ్రామిక వేత్తగా బహుముఖంగా రాణించిన నామ నాగేశ్వరరావు రాజకీయాల్లో కూడా తన మార్క్ రాజకీయంలో దూసుకెళుతూ తనదైన ముద్ర వేశారు. పార్లమెంట్ సభ్యునిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన నామ తెలంగాణ పెండింగ్ ప్రాజెక్టులు నిధులు గురించి లోక్ సభలో పెద్ద ఎత్తున గళం వినిపించారు. కేసీఆర్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీ కేంద్రంగా అవిశ్రాంతంగా పోరాడుతూ సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్నారు.అందుకే కేసీఆర్ ఆయన అభ్యర్థిత్వాన్ని మళ్లీ ఇప్పుడు ఖరారు చేశారు.నామ అయితేనే అందర్నీ కలుపుకుపోయి సునాయాసంగా ప్రత్యర్థిపై ఘన విజయం సాధిస్తారని కేసీఆర్ బలంగా విశ్వసించినట్లు భావిస్తున్నారు.

## హర్షం - సంబురాలు

నామ నాగేశ్వరరావు పేరును ఖమ్మం పార్లమెంట్ స్థానానికి ప్రకటించడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా హర్షద్వానాలు వ్యక్తమవుతు న్నాయి. అన్ని ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు , పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబు రాలు చేసుకున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నామను అత్యధిక బంపర్ మెజార్టీతో గెలిపించు కుంటామని పార్టీ శ్రేణులు ముక్త కంఠంతో స్పష్టం చేస్తున్నాయి.

# ప్రభుత్వపరంగా నారాయణ కుటుంబాన్ని ఆదుకుంటాం..బండి రమేష్

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

ప్రమాదవశాత్తు మృతి చెందిన సెంట్రింగ్ కార్మికుడు నారాయణ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హామీ ఇచ్చారు. మూసాపేట వాస్తవ్యుడైన సెంట్రింగ్ కార్మికుడు జి. నారాయణకు కరెంట్ షాక్ తగలడంతో గత నెల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులు కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ని కలవగా బిల్డర్ తో మాట్లాడి 15 లక్షల రూపాయలను నారాయణ కుటుంబ సభ్యులకు ఇప్పించారు. దీంతో నారాయణ కుటుంబ సభ్యులు డబ్బులు ఇప్పించినందుకు కృతజ్ఞతగా సోమవారం కుటుంబ సభ్యులు బండి రమేష్ ను కలిశారు.తమ కుటుంబాన్ని సకాలంలో ఆదుకున్నందుకు బండి రమేష్ తో పాటు కూకట్పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, సయ్యద్ బాబులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజే శారు. ప్రభుత్వపరంగా నారాయణ కుటుంబాన్ని ఆదుకుంటామని ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు ఇప్పించేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తూము సంతోష్ కుమార్,విఠల్ రెడ్డి,ఏ బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, నాగమల్లి, మూసాపేట్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.